DATE: 05-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 31

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 05 మే, 2022



ఉర్దూలో పరీక్షల నిర్వహణ ఇప్పుడు కొత్తేమీ కాదు
రాజ్యాంగం ప్రకారమే ఉర్దూలో పరీక్షలకు అనుమతి 2లో



దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి
దళితబంధు కింద రైసు మిల్లుకు శంకుస్థాపన 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# తెలంగాణలో అకాల వర్షబీభత్సం

## ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వాన

## పలుచోట్ల దెబ్బతిన్న మామిడి తోటలు

## పిడుగుపాటుకు ఇద్దరు వ్యక్తులు, రెండు కాడెద్దులు,43మేకలు మృతి

- పలుచోట్ల తడిసి ముద్దయిన ధాన్యం
- ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కుండపోత
- కోతకు వచ్చిన పంటలకు భారీనష్టం
- యాదాద్రిలో దంచికొట్టిన వాన
- చెరువును తలపించిన ఆలయ పరిసరాలు
- ఆకాల వర్షంతో అన్నదాతకు కష్టాలు
- సకాలంలో కొనుగోళ్ల లేక తడిసిన ధాన్యం
- ఆదుకోవాలని కోరుకుంటున్న అన్నదాతలు
- నగరాన్ని ముంచెత్తిన వాన
- పాతబస్తీలో పలు కాలనీలు జలమయం
- హైదరాబాద్‌లో అత్యధిక వర్షపాతం నమోదు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వర్షబీభత్సం



హైదరాబాద్,మే4: ఉపరితల ద్రోణి ప్రభావంతో బుధవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడినన వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులతో పలుచోట్ల చెట్లు, ప్లెక్సీలు విరిగి పడ్డాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. అన్నదాత చేతికి వచ్చిన వరిధాన్యం నేలపాలయ్యింది. పలుచోట్ల మామిడి తోటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట నేలరాలింది. కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. అలాగే కొన్నిచోట్ల వాననీటిలో కొట్టుకుపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. తెల్లవారు జామున కురిసిన అకాల వర్షం అన్నదాతలకు తీరని నష్టం తెచ్చిపెట్టింది. భారీ వర్షాలకు పంటలు నేలకొరి గాయి. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. నల్లగొండ, సిద్దిపేట, జగిత్యాల జిల్లాల్లో పిడుగులు పడటంతో ఇద్దరు మరణించగా, రెండు కాడెద్దులు, 43 మేకలు మృతిచెందాయి. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మరో43 మేకలు మృతిచెందాయి. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం మోదిని గూడెంలో పిడుగుపాటుకు లింస్వామి అనే వ్యక్తి మృతిచెందాడు. అదేవిధంగా సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండలం నరేండ్లగడ్డలో పిడుగుపడి రైతు మరణించాడు. ధాన్యంపై టార్పాలిన్ కప్పుతుండగా పిడుగుపడి పోచయ్య మృతిచెందగా, మరో రైతు తీవ్రంగా గాయపడ్డాడు. మద్దూరు మండలంలోని వంగపల్లిలో ఎర్రబచ్చల బిక్షపతి అనే రైతుకు చెందిన రెండు కాడెద్దులు పిడుగుపాటుకు మరణించాయి. వీటివిలువ సుమారు రూ.లక్షా 50 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక జగిత్యాల మండలం బల్వంతాపూర్‌లో పిడుగుపడి ఇద్దరు గాయపడగా, 43 మేకలు మృతిచెందాయి. హైదరాబాద్ నగరాన్ని వర్షం ముంచెత్తింది. ఈదురు గాలులతో పలుచోట్ల చెట్లు, ప్లెక్సీలు విరిగిపడ్డాయి. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తెలంగాణ మీదుగా ఉపరితల ద్రోణి ఆవరించి ఉన్నదని దీని ప్రభావంతో - మిగతా 2లో



# ఇరుదేశాల భాగస్వామ్యం వేగంగా అభివృద్ధి

## ఐరోపా పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## ఫిన్‌లాండ్ ప్రధాని మారిన్‌సనాతో సమావేశమైన మోదీ

## వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ అంశాలపై ఇరుదేశాధినేతలు చర్చ

ఫిన్‌లాండ్,మే4: మూడో రోజు పర్యటనలో భాగంగా కోపెన్‌హాగెన్‌లో ఉన్న మోదీ, తొలుత నార్వే ప్రధానిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల ద్వైపాక్షిక అంశాలపై చర్చించడంతోపాటు వివిధ అంశాల్లో పూర్తి సహకారాన్ని అందిపుచ్చుకునే అంశాలపై చర్చించారు. అనంతరం స్వీడన్ ప్రధాని మాగ్డలీనా అండర్సన్‌తో సమావేశమైన మోదీ.. ఇరు దేశాల స్నేహాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. తర్వాత ఐస్‌లాండ్ ప్రధాని కత్రిన్ జాకబ్స్‌తో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. వాణిజ్యం, ఇంధనం, ఫిషరీస్‌తోపాటు మరిన్ని అంశాలపై చర్చించారు. ఫిన్‌లాండ్ ప్రధాని మారిన్‌సనాతోనూ సమావేశమైన మోదీ .. ఇరుదేశాల భాగస్వామ్యం వేగంగా - మిగతా 2లో

# వడ్డీ రెట్లు పెంపు

## ద్రవ్యోల్బణం వెన్నాడుతున్న వేళ

- రిజర్వ్ బ్యాంక్ అనూహ్య నిర్ణయం
- రెపోరేటను 40 బేసిస్ పాయింట్ల మేర పెంపు
- ఆర్థిక పరిస్థితి మందగింపుతోనే ఈ నిర్ణయం
- వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్
- ఆర్బీఐ నిర్ణయంతో మార్కెట్లలో భారీ కుదుపు



ముంబై,మే4: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కీలక వడ్డీ రేట్లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు పెను భారంగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష లేకపోయినా.. వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించిన ఆర్‌బిఐ గగవర్నర్ శక్తికాంత్ దాస్ అందరినీ ఆశ్చర్యపరిచారు. రెపోరేటను 40 బేసిస్ పాయింట్ల మేర పెంచి.. 4.4శాతంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణం భారీగా పెరుగుతోందని, ఫలితంగా వడ్డీ రేట్లు పెంచాల్సి వచ్చిందని వివరించారు. - మిగతా 5లో

## రాష్ట్రంలో వేడెక్కుతున్న రాజకీయాలు

నేడు నడ్డా.. రేపు రాహుల్ రాక



హైదరాబాద్,మే4: ఃరాష్ట్ర రాజకీయం వేడెక్కుతోంది. వరుసగా పాదయాత్రలు, కార్యక్రమాలతో అధికారపార్టీకి సవాల్ - మిగతా 2లో

# అనుమతి నిరాకరణ

- ఓయూలో రాహుల్ పర్యటనపై పిటిషన్ కొట్టివేత
- విశ్వవిద్యాలయాల్లో రాజకీయాలొద్దన్న హైకోర్టు
- తర్జనభర్జన పడుతున్న కాంగ్రెస్
- ప్రభుత్వ తీరుకు నిరసనగా ప్రగతిభవన్ ముట్టడికి జగ్గారెడ్డి పిలుపు
- గాంధీభవన్ వద్ద పోలీసుల రాకతో ఉద్రిక్తత
- ఓయూలోనూ భారీ బందోబస్తు చేపట్టిన పోలీసులు



హైదరాబాద్,మే4(మరోకిరణాలు): రాహుల్ పర్యటనకు హైకోర్టు నిరాకరించింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పర్యటనపై ఎన్‌ఎస్‌యూఐ నేతలు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. రాహుల్ వర్సిటీలో పర్యటించేలా వీసీని ఆదేశించాలన్న నేతల విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సమర్థించిన డివిజన్ బెంచ్.. ఎన్‌ఎస్‌యూఐ నేతలు వేసిన హౌస్ మోషన్ - మిగతా 2లో



## కరోనా సమయంలో వైద్య సిబ్బంది సేవలు

# మారువలేనివి

- మాంత్రి హరీష్ రావు
- జగిత్యాలకు సీటీ స్కాన్ మిషన్ మంజూరు
- ఈ వారంలో కోరుట్ల, చొప్పదండిలో డయాలిసిస్ కేంద్రాలు
- జగిత్యాలలో మాతాశిశు ఆరోగ్యం కేంద్రం ప్రారంభం

జగిత్యాల మే 04 (ప్రజా మంటలు) : కరోనా సమయంలో బాగా కష్టపడి అత్యుత్తమ సేవలు అందించిన వైద్య సిబ్బంది అందరికీ అభినందనలు. చాలా మంచి పేరు తెచ్చారు. ఇంటింటికి ఆరోగ్య సర్వే దేశానికే ఆదర్శంగా ఉంది. ఈ సర్వే వల్ల ఇంటి వద్దే వైద్యం అందించే సౌకర్యం కల్పించారని, ఆసుపత్రుల మీద లోడ్ తగ్గిందని, ప్రజలకు ఆందోళన తగ్గిందని, నీతి అయోగ్ గుర్తించి తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రసంశించిందని, - మిగతా 5లో

# పెద్దాపరేషన్లకు బాధ్యులు అయ్యగార్లు..

డాక్టరమ్మలు అయ్యగార్లు చెప్పిందే చేస్తున్నారట..

వారంతా అమాయకులు

కలెక్టర్ మీటింగ్ పెట్టి అయ్యగార్లను ఆపాలి

ఈ వాఖ్యలు చేసిన మంత్రి హరీష్ రావు క్షమాపణ చెప్పాలని బ్రాహ్మణ సంఘం డిమాండ్

హైదరాబాద్ మే 04 (ప్రజా మంటలు) : ఈ మాటలు ఎవరో అన్నది కాదు సాక్షాత్తు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంతి హరీష్ రావు జగిత్యాల జిల్లా కేంద్రం లో జరిగిన ఒక బహిరంగ సమావేశంలో...ఈ మధ్య సిజేరియన్ ఆపరేషన్‌ల గురించి చర్చ బాగా - మిగతా 5లో

## ప్రజానాడి




## మోకరిల్లైనా పసుపు బోర్డు

# తేవాల్సిందే

## నిజామాబాద్‌కు అర్వింద్ చేసిందేమీ లేదు

- ఎంపీ అరవింద్‌పై నిప్పులు చెరిగిన కవిత
- కేంద్రం ప్రకటించిన 2కోట్ల ఉద్యోగాలు ఏవీ?
- పెట్రో, వంట గ్యాస్ ధరలతో నడ్డి విరిచారు
- రాహుల్ వరంగల్‌కు వచ్చి చేసేదదేమీ లేదు
- ఎన్నికల ముందు తెలంగాణ టూరిస్ట్ స్పాట్‌గా మారింది



నిజామాబాద్,మే4: కేంద్రం ప్రకటించిన 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు సామాన్యులకు అందకుండా పెంచేశారన్నారు. పసుపు బోర్డు ఎప్పుడు తెస్తారో - మిగతా 5లో

# ఇరుదేశాల భాగస్వామ్యం వేగంగా అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి చెందుతోందన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, టెక్నాలజీ అంశాలపై ఇరుదేశాధినేతలు చర్చించారు. ఇదిలాఉంటే, మూడురోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్‌తో భేటీ అయ్యారు. ఆరో దఫా అంతర్ ప్రభుత్వ సంప్రదింపుల (ఐసీజీ) సమావేశంలోనూ ఇరుదేశాల ప్రతినిధి బృందాలు పాల్గొన్నాయి. రెండోరోజు డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగెన్ చేరుకున్న మోదీ.. ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్‌తో ప్రత్యేకంగా సమావేశమై ద్వైపాక్షిక అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు. పర్యటన చివరిరోజైన నేడు ఆయా దేశాల ప్రధానులు, వ్యాపారవేత్తలతో వరుస భేటీలతో మోదీ బిజీబిజీగా ఉన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల ఐరోపా పర్యటన నేటితో ముగియనుంది. ఈ పర్యటనలో చివరి రోజు ప్రధాని మోదీ బిజీబిజీగా ఉన్నారు. జర్మనీ పర్యటన అనంతరం డెన్మార్క్ చేరుకున్న మోదీ.. ఆ దేశ ప్రధానితో చర్చల అనంతరం నేడు ఇతర దేశాధినేతలతో వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఐస్‌లాండ్, నార్వే, ఫిన్‌లాండ్ ప్రధానమంత్రులతో సమావేశమైన మోదీ.. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలతోపాటు అంతర్జాతీయ పరిణామాలపై చర్చించారు. బెర్లిన్ పర్యటన ముగించుకొని డెన్మార్క్ చేరుకున్న మోదీ.. ఆ దేశ ప్రధాని ఫ్రెడెరకిక్సన్‌తో కోపెన్‌హాగెన్‌లో భేటీ అయ్యారు. అనంతరం రెండవ ఇండియా–నార్డిక్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐస్‌లాండ్, స్వీడన్, నార్వే, ఫిన్‌లాండ్ దేశాల ప్రధాన మంత్రులతోనూ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తిరుగు ప్రయాణంలో భాగంగా పారిస్ చేరుకోనున్న మోదీ.. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ తోనూ సమావేశమవుతారు.

# అనుమతి నిరాకరణ

మొదటిపేజీ తరువాయి..

పిటిషన్‌ను కొట్టివేసింది. ఓయూలో రాహుల్ గాంధీ ముఖాముఖికి అనుమతి నిరాకరించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల్లో రాజకీయ కార్యక్రమాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వర్సిటీ క్యాంపస్‌ను రాజకీయ వేదికగా వినియోగించరాదని పేర్కొంది. గతంలో సీఎం జన్మదిన వేడుకలు జరిగాయని పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. భాజపా మాక్ అసెంబ్లీ, జార్జిరెడ్డి జయంతి జరిగాయని తెలిపారు. గతంలో అనుమతించారన్న కారణంగా రాహుల్ ముఖాముఖికి అనుమతివ్వలేమని హైకోర్టు పేర్కొంది. ఓయూ పాలకమండలి తీర్మానానికి విరుద్ధంగా అనుమతివ్వలేమని స్పష్టంగా చెప్పింది. సమానత్వ హక్కు పాజిటివ్ అంశాలకే కానీ, నెగెటివ్ విషయాలకు కాదని తెలిపింది. పరీక్ష కేంద్రాలకు ఆడిటోరియం 2కి.మీ దూరం ఉందన్న వాదన యోగ్యం కాదంది. వర్సిటీలో ఏ కార్యక్రమం సరైందో కాదో రిజిస్ట్రారే సరైన నిర్ణయం తీసుకోగలరని తెలిపింది. ఓయూ రిజిస్ట్రార్ నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని, వర్సిటీలు విద్య, శిక్షణ, విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలని చెప్పింది. వర్సిటీలోకి బయటి వ్యక్తులను అనుమతించరాదని తెలిపింది. నేతలు, కొందరి జన్మదిన వేడుకలకు అనుమతి ఇచ్చారని, కొందరికి అనుమతి వల్ల వివక్ష చూపుతున్నారనే అభిప్రాయం కలుగుతుందని పేర్కొంది. భవిష్యత్తులో రాజకీయ కార్యక్రమాలకు అనుమతించవద్దని ఈ సందర్భంగా హైకోర్టు ఓయూ రిజిస్ట్రార్‌ను హెచ్చరించింది. క్యాంపస్‌లో రాజకీయ కార్యక్రమాలను నిషేధించాలని, కార్యక్రమాలపై సమగ్ర, స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించింది. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉండేలా వర్సిటీలు చర్యలు తీసుకోవాలని చెప్పింది. ఇతర వర్సిటీలు కూడా మార్గదర్శకాలు రూపొందించాలని హైకోర్టు సూచించింది.

హైదరాబాద్ ఉస్మానియా వర్సిటీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనకు హైకోర్టు అనుమతిచ్చింది. రాహుల్ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఓయూ వర్సిటీ వీసీని హైకోర్టు ఆదేశించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులను కలవడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీని తీసుకెళ్లడానికి నిర్ణయించింది. అయితే విశ్వవిద్యాలయ పాలకమండలి ఇందుకు అనుమతి నిరాకరించింది. వీసీ నిర్ణయంపై కాంగ్రెస్ నేతలు హైకోర్టుకు వెళ్లారు. కాంగ్రెస్ నేతల పిటిషన్‌పై హైకోర్టు బుధవారం మరోమారు విచారణ జరిపింది. రాహుల్ పర్యటనపై అనుమతిని ఓయూ వీసీ నిర్ణయానికి హైకోర్టు వదిలేసింది. తిరిగి కాంగ్రెస్ నేతలు మరోసారి హైకోర్టు తలుపుతట్టారు. బుధవారం సాయంత్రం విచారణ జరిపిన హైకోర్టు.. ఓయూలోరాహుల్ పర్యటించేందుకు అనుమతిచ్చింది. ఓయూ వీసి ఆర్డర్‌ను సవాల్ చేస్తూ ఓయూ జేఏసీ నేతలు హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఓయూ విద్యార్థులతో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ముఖాముఖీకి అనుమతి ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. ఈ నెల 7న ఓయూ విద్యార్థులతో రాహుల్ ఇంటరాక్షన్‌కు అనుమతి ఇవ్వాలని వీసీని ఎన్ఎస్‌యూఐ నేతలు కోరగా... రాజకీయ నాయకులకు క్యాంపస్ లో అనుమతిలేదంటూ వీసీ తిరస్కరించారు. ఓయూ వీసీ పక్షపతంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ జేఏసీ నేతలు కోర్టును ఆశ్రయించారు. విద్యార్థులతో రాహుల్ ముఖాముఖీ మాత్రమే ఉంటుందని, పొలిటికల్ మీటింగ్ ఉండదని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో ఓయూలో పొలిటికల్, నాన్ పొలిటికల్ మీటింగ్స్ జరిగాయని వారు కోర్టుకు తెలిపారు.

ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఉస్మానియా పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతూ వచ్చింది. రాహుల్ గాంధీ ఉస్మానియా యూనివర్సిటీ సందర్శనకు వర్సిటీ వీసీ అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే కాగా.. రాహుల్ గాంధీ ముఖాముఖి కార్యక్రమానికి అనుమతి కోరుతూ ఎన్ఎస్‌యూఐ ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం.. విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పిటిషనర్ల దరఖాస్తుపై నిర్ణయాన్ని ఓయూ వీసీకే వదిలేయడం జరిగిపోయాయి.. ఇదే సమయంలో ఈ నెల 5వ తేదీలోగా నిర్ణయం తీసుకుని, వారికి తెలియజేయాలని ఓయూ అధికారులను ఆదేశించింది హైకోర్టు.. అయితే, ఇప్పుడు ఈ వ్యవహారంపై హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఓయూలో రాహుల్‌గాంధీ ముఖాముఖికి అనుమతి కోరుతూ ఎన్ఎస్‌యూఐ మళ్లీ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టుకు వేసవి సెలవులు ఉన్నందున హౌజ్‌మోషన్ విచారణకు అనుమతివ్వాలని పిటిషనర్ల తరఫున న్యాయవాది న్యాయస్థానాన్ని కోరారు. నేతలు మానవత రాయ్, కొప్పుల ప్రతాప్‌రెడ్డి, జగన్నాథ్ యాదవ్, ఎస్. చందన రెడ్డి కోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. తమ దరఖాస్తుపై ఓయూ అధికారులు ఎలాంటి నిర్ణయం వెల్లడించడం లేదని... తెలిపారు. విచారణ జరుగుతున్న సందర్భంలోనే రాహుల్ కార్యక్రమానికి అనుమతి నిరాకరిస్తూ.. ఓయూ తన నిర్ణయాన్ని వెల్లడించింది. ఓయూ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ... తాజాగా హైకోర్టును ఆశ్రయించారు. రాహుల్ గాంధీ ముఖాముఖి కేవలం విద్యార్థులను చైతన్య పరిచేందుకేనని... రాజకీయ ఉద్దేశాలు లేవని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఠాగూర్ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించడం వల్ల ఉద్యోగ సంఘాల ఎన్నికలకు, పరీక్షలకు ఎలాంటి ఆటంకం ఉండదని పేర్కొన్నారు. ఇదే యూనివర్సిటీలో ఫిబ్రవరి 17న జరిగిన ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారని కోర్టుకు వివరించారు. భాజపా ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారని గుర్తుచేశారు. ఎలాంటి రాజకీయ కార్యక్రమాలకు అనుతివ్వరాదని గతేడాది పాలక మండలి తీర్మానం చేసినందున రాహుల్ గాంధీ కార్యక్రమానికి అనుమతివ్వలేమని ఓయూ తెలిపింది. ఉద్యోగ సంఘాల ఎన్నికలు, పరీక్షలు కూడా ఉన్నాయని పేర్కొంది. దీనిపై హైకోర్టుకు ప్రభుత్వ న్యాయవాది ఓయూ అనుమతి నిరాకరించినట్లు తెలిపారు. దీనితో ధర్మాసనం ఎలాంటి ఉత్తర్వులు లేకుండా విచారణ ముగిస్తున్నామని హైకోర్టు తెలిపింది. అనుమతి నిరాకరణపై అభ్యంతరాలుంటే మళ్లీ పిటిషన్ వేసుకోవచ్చని హైకోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో మళ్లీ హైకోర్టును ఎన్ఎస్‌యూఐ నేతలు ఆశ్రయించారు. హౌజ్‌మోషన్ విచారణకు అనుమతివ్వాలని కోరారు. రాహుల్‌గాంధీ ముఖాముఖికి ఓయూ అనుమతి నిరాకరణ అసమంజసమని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. రాహుల్ ఉస్మానియా యూనివర్సిటీ పర్యటనపై మరోసారి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది కాంగ్రెస్ పార్టీ.. రాహుల్ ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. రాహుల్ గాంధీ ఈ నెల 6, 7 తేదీల్లో తెలంగాణ లో పర్యటించనుండగా.. 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో రాహుల్ గాంధీ సందర్శనకు కాంగ్రెస్ ప్రయత్నాలు చేస్తున్నది. ఇదిలావుంటే గాంధీభవన్ దగ్గర టెన్షన్.. టెన్షన్‌గా ఉంది. ప్రగతిభవన్ ముట్టడికి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓయూ విద్యార్థుల పిలుపు నిచ్చారు. ఓయూలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ పర్యట నకు అనుమతి నిరాకరణపై నిరసన తెలపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. దీంతో గాంధీభవన్ ఎదుట భారీగా పోలీసుల మోహరించారు. గాంధీభవన్ నుంచి ప్రగతిభవన్ వెళ్లేందుకు జగ్గారెడ్డి సిద్ధమయ్యారు. బయటకు వస్తే అరెస్ట్ చేసేందుకు పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఓయూలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటనకు అనుమతి నిరాకరణపై నిరసన తెలపాలని ఆయన నిర్ణయం తీసుకున్నారు. గాంధీభవన్‌లో ఓయూ విద్యార్థి నేతలతో జగ్గారెడ్డి భేటీ అయ్యారు. రాహుల్ ఓయూ పర్యటనపై సందిగ్ధం కొనసాగుతున్న క్రమంలో ఎన్‌సీసీ గేట్, ఆర్ట్స్ కాలేజ్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రంజాన్ సెలవుల కారణంగా రెండు రోజులుగా వీసీ అందుబాటులో లేకుండా పోయారు. దీంతో వీసీ వైఖరిపై తెలంగాణ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఓయులో జరుగుతున్న ఆందోళన నేపథ్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. హైకోర్టు అనుమతితో ఇక ప్రగతిభవన్ ముట్టడిని విరమించుకున్నారు.

## రాష్ట్రంలో వేడెక్కుతున్న రాజకీయాలు

విసరుతున్నారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ అగ్ర నేతలు జిల్లాల్లో పర్యటించ నున్నారు. ముందుగా 5న పాలమూరుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రానున్నారు. బండి సంజయ్ చేస్తున్న ప్రజా సంగ్రామయాత్రలో ఆయన పాల్గొననున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా 14న రాష్ట్రానికి రానున్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో నిర్వహించే ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభలో పాల్గొననున్నారు. మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రెండు రోజుల టూర్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 6న వరంగల్‌లో జరగనున్న రైతు సంఘర్షణ సభలో ఆయన పాల్గొననున్నారు. మరుసటి రోజు హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులతో కలిసి రాహుల్ మాట్లాడే కార్యక్రమాన్ని పీసీసీ ఖరారు చేసింది. దీనికి రాష్ట్ర సర్కార్ అనుమతి ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ నేతలు కోర్టును ఆశ్రయించారు. ఓయూలో మీటింగ్‌ను ఎలాగైనా నిర్వహిస్తామని చెబుతున్నారు.



ఇవికాక తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులతో రాహుల్ లంచ్‌కు ఏర్పాట్లు చేశారు. తర్వాత గాంధీ భవన్‌లో పార్టీ ముఖ్య నేతలతో ఆయన భేటీ కానున్నారు. తమ నేతల పర్యటనలను విజయవంతం చేసేందుకు రెండు జాతీయ పార్టీలు భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. జన సమీకరణను ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీనియర్ నేతలు పని చేస్తున్నారు.

# తెలంగాణలో అకాల వర్షబీభత్సం

మొదటిపేజీ తరువాయి..

మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం తెలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయని తెలిపింది. కాగా, హైదరాబాద్ తోపాటు నల్లగొండ, యాదాద్రి భువనగిరి, మెదక్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడి వర్షం బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లో తెల్లవారు జామున ప్రారంభమైన వాన గంటపాటు దంచి కొట్టింది. దీంతో నగరంలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. అత్యధికంగా సీతాఫల్‌మండిలో 7.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. ఇక బన్సీలాల్‌పేటలో 6.7, వెస్ట్ మారేడుపల్లిలో 6.1, అల్వాల్‌లో 5.9, ఎల్బీనగర్‌లో 5.8, బాలానగర్‌లో 5.4, ఏఎస్‌రావ్ నగర్‌లో 5.1, బేగంపేట పాటిగడ్డలో 4.9, మల్కాజ్‌గిరిలో 4.7, ఫలక్‌నుమాలో 4.6, గన్‌ఫౌండ్రీలో 4.4, కాచిగూడ, సికింద్రాబాద్‌లో 4.3, చార్మినార్‌లో 4.2, గుడిమల్కాపూర్, నాచారంలో 4.1, అంబర్‌పేటలో 4, అమీర్‌పేట, సంతోష్‌నగర్‌లో 3.7, ఖైరతాబాద్‌లో 3.6, బేగంబజార్, హయత్‌నగర్, చిలుకానగర్‌లో 3.5 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. సైదాబాద్, చంపాపేట్, సరూర్‌నగర్, నాగోల్, వనస్థలిపురం, తుర్కయంజాల్, పెద్దఅంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం, తిరుమలగిరి, అల్వాల్, కంటోన్మెంట్, మల్కాజిగిరి, ముషీరాబాద్, నాగోల్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం, కుషాయిగూడ, ఈసీఐఎల్, కాప్రాలో ఉరుములతోకూడి భారీ వర్షం కురిసింది. భారీవర్షంతో ఎల్బీనగర్, కొత్తపేట్ రైతుబజార్, చైతన్యపురి, మలక్‌పేట్ గంజ్, ఉస్మానియా మెడికల్ కాలేజీ, మారేడ్‌పల్లి, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్, బంజారాహిల్స్, రాజేంద్రనగర్, అత్తాపూర్, కిస్మత్‌పూర్‌లో రోడ్లు జలమయ మయ్యాయి. వర్షపు నీటికి డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. వర్షానికి ఈదురుగాలులు తోడవడంతో మియాపూర్,



దిల్‌సుఖ్‌నగర్, చైతన్యపురి, కొత్తపేట్, రాజేంద్రనగర్, అత్తాపూర్, కిస్మత్‌పూర్‌లో ముందుజాగ్రత్తగా అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. యూసుఫ్‌గూడ, మైత్రివనం స్టేట్‌హోం, చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ వద్ద రోడ్డుపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. గత కొన్ని రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న నగర ప్రజలకు ఈ వర్షంతో ఒక్కసారిగా ఉపశమనంలభించింది. నేడు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈదురుగాలులతో పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రోడ్లపై పడిపోయాయి. ముందుజాగ్రత్త చర్యగా అధికారులు విద్యుత్ నిలిపివేశారు. కాగా, ఒక్కసారిగా వాన కురియడంతో జీహెచ్‌ఎంసీ అధికారులు అప్రమత్తమయ్యారు. రోడ్లపై నీరు నిలువకుండా చర్యలు తీసుకు న్నారు. వచ్చిన నీరు వచ్చినట్లే వెళ్లి పోయేలా ఏర్పాట్లు చేశారు. రోడ్లపై భారీగా నీరు నిలిచిపోయింది. వెంటనే రంగంలోకి దిగిన జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలను ముమ్మరం చేసింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దవడంతో.. రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. భారీ వర్షానికి రహదారులు చెరువులను తలపించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వాన బీభత్సం సృష్టించింది. బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వానతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. వానకు ఈదురుగాలులు తోడవడంతో పలుప్రాంతాల్లో విద్యుత్ నిలిచిపోయింది, మామిడి నేలరాలింది. కరెంట్ స్తంభాలు విరిగిపోయాయి. జగిత్యాలలో పిడుగుపాటుకు ఇద్దరు గాయపడగా, 43 మేకలు మృతిచెందాయి.

ఉమ్మడి జిల్లాలోని బీర్పూర్, వెల్గటూర్, గొల్లపల్లి, కోనరావుపేట, గోదావరిఖని, గంగాధర, మానకొండూరు, రామడుగు మండలాల్లో భారీగా వర్షం కురిసింది. బీర్పూర్ మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పెద్దపల్లి జిల్లాలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లో భారీ వాన కురిసింది. తెల్లవారుజామున కురిసిన వర్షానికి మంథని, పెద్దపల్లిలోని మార్కెట్ యార్డుల్లో, పలు కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసిపోయింది. జగిత్యాల జిల్లా ధర్మపురి, బుగ్గారం, సారంగాపూర్, మల్యాల మండలంలో జోరుగా వానపడింది. మల్యాల మండలం బల్వంతాపూర్‌లో పిడుగుపడి ఇద్దరికి గాయాలయ్యాయి. 43 మేకలు మృతిచెందాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురిసింది. కుమ్రం భీమ్, మంచిర్యాలలో భారీ వానపడింది. మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలో ఈదురు గాలులతో మామిడి కాయలు రాలిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వాన నీటిలో కొట్టుకుపోయాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో భారీగా వర్షం కురియడంతో పంటపొలాల్లో ధాన్యం నేలరాలింది. తెల్లవారుజామున 5.45 గంటల నుంచి మొదలైన వర్షం ఎడతెరపి లేకుండా కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తిప్పర్తిలో 9.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా, త్రిపురారంలో 9.3, నార్కట్‌పల్లిలో 8.8, నిడమనూరు, అనుముల, మిర్యాలగూడ, పెద్దవూర, చిట్యాల, చండూరు, మునుగోడు మండలాల్లో భారీ వర్షం నమోదయింది. కాగా, భారీ వర్షానికి పలు మండలాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయింది. ఐకేపీ సెంటర్లలో ముమ్మరంగా కొనుగోళ్లు జరుగుతుండగా ధాన్యం పెద్ద ఎత్తున కేంద్రాలకు వస్తుంది. ఇప్పటికే కొనుగోలు చేసినదానితో పాటు, కేంద్రాల వద్ద ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం కూడా భారీగానే ఉన్నది. ఇక కోతకు సిద్ధంగా చేలపై వరి సిద్ధంగా ఉన్నది. ఈ వర్షంతో చేను నేలబారి వడ్లు రాలే ప్రమాదం ఉన్నది. యాదాద్రి భువనగిరి జిల్లా ఈదురుగాలులో కూడిన వర్షం కురుస్తున్నది. భారీ వర్షంతో భువనగిరి పట్టణం జలమయమయింది. యాదగిరిగుట్టలో వర్షం బీభత్సం సృష్టించింది. యాదాద్రి ఆలయంలోని క్యూ కాంప్లెక్స్‌లోకి వర్షపునీరు చేరింది. యాదగిరిగుట్టలో అత్యధికంగా 8.3 సెంటీమీటర్లు, మోత్కూరులో 7.5, రామన్నపేటలో 6.9 సెంటీమీటర్ల వర్షం నమోదయింది. భువనగిరి మండలంలో ఎడతెరపిలేకుండా వాన కురుస్తున్నది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కొలువైన యాదగిరిగుట్టలో అకాలవర్షం బీభత్సం సృష్టించింది. గాలివాన కారణంగా పంటలు దెబ్బతిన్నాయి. యాదగిరిగుట్టలో అత్యధికంగా 8.3 సెంటీమీటర్లు, మోత్కూరులో 7.5, రామన్నపేటలో 6.9 సెంటీమీటర్ల వర్షం నమోదయింది. భువనగిరి మండలంలో ఎడతెరపిలేకుండా వాన కురుస్తున్నది. యాదగిరిగుట్టలో ఉదయం ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. అకాల వర్షంతో ఆలయ పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. రోడ్లు కొట్టుకుపోగా.. క్యూలైన్లు చెరువులను తలపిస్తున్నాయి. యాదగిరి గుట్ట ఆలయం పునర్ నెలలు గడవకముందే ఒక్క భారీ వర్షానికే ఘాట్ రోడ్డు కుంగిపోయింది. ఆ ప్రాంతం బురదమయం కావడంతో బస్సులు దిగబడిపోయాయి. ఫలితంగా కొండపైకి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో యాదాద్రి అభివృద్ధి పనుల్లో డొల్లతనం బయట పడింది. సీఎం కేసీఆర్ ఆలోచనలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకున్న దివ్య క్షేత్రంలో పనులు ఎంత నాసిరకంగా జరిగాయో తేటతెల్లమైంది. ఒకే ఒక్క వర్షానికి అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యం బయట పడింది. ఆలయ అభివృద్ధికి దాదాపు రూ. 2వేల కోట్లు ఖర్చుచేయగా.. ఘాట్ రోడ్డు మొదలు.. క్యూ లైన్ల వరకు వర్షపేఉ నీరు నిలిచింది. పరిస్థితి చూస్తే నాణ్యతా ప్రమాణాలు ఏ మేరకు పాటించారో అర్థమవుతోంది.

దర్శనానికి వచ్చిన భక్తులు కాలినడకన కొండపైకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రెసిడెన్షియల్ సూట్ రోడ్డులోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడే ఉన్న రింగ్ రోడ్డు చెరువును తలపిస్తోంది. ఇక కొండపైన పరిస్థితి చూస్తే ఈదురుగాలులకు చలువ పందిళ్లు కుప్పకూలాయి. క్యూ కాంప్లెక్స్, క్యూలైన్లలోకి భారీగా వర్షపు నీరు చేరింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాదగిరిగుట్ట ఆలయ పునర్నిర్మాణాల్లో డొల్లతనం బయటపడటంపై భక్తులు మండిపడుతున్నారు. అకాల వర్షంతో నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామాల్లో జొన్న, వేరుశనగ పంటలు మునిగిపోయాయి. కరీంనగర్ జిల్లాలోని గన్నేరువరం మండల కేంద్రంలోని మైలారం గన్నేరువరం ధాన్యం కొనుగోలు సెంటర్ లో వర్షానికి ధాన్యం తడిసిపోయింది. జగిత్యాల జిల్లా ధర్మపురి, వెల్గటూర్, గొల్లపల్లి,పెగడ పల్లి,బుగ్గారం,ధర్మారం మండలాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిముద్దయింది. పలు చోట్ల ఈదురు గాలులకు మామిడి తోటలకు అపార నష్టం వాటిల్లింది. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు మాచారెడ్డి, దోమకొండ, బీబీపేట, సదాశివనగర్, భిక్కనూర్ మండలాల్లో సుమారు ఒక గంటపాటు ఉరుములు, మెరుపులు గాలితో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పంటలు నేలకొరిగాయి. మామిడికాయలు రాలిపోయాయి. రోడ్లపై ఆరబెట్టిన వరి, మక్క జొన్న కుప్పలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని చోట్ల కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. నల్లగొండ జిల్లా చిట్యాల వ్యవసాయ మార్కెట్, పిఏసీఎస్ సెంటర్స్ లో వర్షంలో వడ్లు కొట్టుకుపోయాయి. అధికారులు మిల్లర్లు కుమ్మక్కై మమ్మల్ని నిండా ముంచారని రైతులు ఆరోపిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలలో అర్థ రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. మంథని వ్యవసాయ మార్కెట్ యాడ్ తో పాటు పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి పోయింది. వరి ధాన్యం కుప్పల చుట్టూ నిలిచిన నీటిని రైతులు తోడేస్తున్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట, గీసుగొండ, దుగ్గొండి, నర్సంపేటలో మెక్కజొన్ననీట మునిగింది. మెదక్ జిల్లా నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన వర్షానికి వడ్లు నానిపోయాయి. నగరంలో ఈ ఉదయం భారీ వర్షం బీభత్సం సఅష్టించింది. గంటసేపు ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో నగర వాసులు ఇళ్ల నుంచి బయటికి రాలేకపోయారు. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వరద నీరు చేరింది. ముఖ్యంగా నగరంలోని పాతబస్తీని వర్షం కుదిపేసింది. యాకుత్‌పురా నియోజకవర్గంలోని మదీనానగర్, ధోభీ ఘాట్ తదితర లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. బహదూర్‌పురా నియోజకవర్గంలోని మక్కాకాలనీలో భారీగా నీరు చేరింది. యష్రఫ్‌నగర్ ముంపు ప్రాంతాల్లో వరద నీరు చేరింది. ముంపు ప్రాంతాల్లో యాకుత్‌పురా ఎమ్మెల్యే పాషా ఖాద్రి, జడ్జీ సామ్రాట్ పర్యటించారు. వరదనీటిలో ట్యూబ్ బోటు సాయంతో స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు హైదర్‌గూడ నుంచి బషీర్‌బాగ్ వైపు రాకపోకలు నిలిచిపోయాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురుస్తున్నాయి. ఉదయం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై వరద నీరు పొంగి పొర్లుతుండటంలో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీల్లో నీరు పొంగి పొర్లు తుండటంతో జీహెచ్‌ఎంసీ సిబ్బంది పూడికతీత పనులు చేపట్టారు. పలు ప్రాంతాల్లో కురిసిన భారీవర్షంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గంట పాటు ఏకధాటిగా కురిసిన వర్షానికి రోడ్లపై భారీగా చేరిన వరదనీటితో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పోలీసు కమిషనర్ కార్యాలయ సమీపంలోని హైదర్‌గూడ రహదారిపై భారీగా నీరు చేరడంతో... కార్లు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హైదర్‌గూడ నుంచి బషీర్‌బాగ్ వైపు రాకపోకలు నిలిచిపోయాయి. బషీర్ బాగ్?లో రహదారిపై చెట్ల కొమ్మలు విరిగిపడటంతో పాటు.. లా కళాశాల ఎదుట రోడ్లపై మోకాళ్ల లోతు నీరు చేరడంతో బాటసారులు ఇబ్బందులు పడ్డారు. సూరారం ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. సాగర్ రింగ్ రోడ్ కాకతీయ కాలనీలో ఓ స్కూటీ వరదకు కొట్టుకొచ్చింది. మీర్‌పేటలో లెనిన్ నగర్ నీట మునగగా.. ఇళ్లలోకి వర్షపు నీరు రావడంతో స్థానికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆల్వాల్‌లో కాలనీలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. రహదారులపై భారీగా వర్షపు నీరు చేరడంతో జీహెచ్‌ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పాతబస్తీలో చార్మినార్, హుస్సేని అలం, షా అలీ బండ ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. భారీ వర్షాల దృష్ట్యా చార్మినార్ జోనల్ కమిషనర్‌తో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. వర్షాలకు పలు ప్రాంతాలు నీటమునిగినట్లు తెలిపారు. నీటమునిగిన ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరారు. కాలనీల్లోకి భారీగా వరద చేరడంతో బోటు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నట్లు స్థానికులు తెలిపారు.

# ఉర్దూలో పరీక్షల నిర్వహణ ఇప్పుడు కొత్తేమీ కాదు

- రాజ్యాంగం ప్రకారమే ఉర్దూలో పరీక్షలకు అనుమతి
- యువతను వక్రమార్గం పట్టిస్తున్న బీజేపీ ఎంపీలు
- మండిపడ్డ ప్రణాళికా సంఘం వైఎస్ ఛైర్మన్ వినోద్

హైదరాబాద్,మే4: రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్రకారం యూపీఎస్సీతో పాటు పలు రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఉర్దూ భాషలో నిర్వహిస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలు బండి సంజయ్, అరవింద్ రాజ్యాంగం పట్ల అవగాహనతో మాట్లాడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొత్తగా ఉర్దూలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు జరగడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉర్దూలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు జరిగాయని గుర్తు చేశారు. వాస్తవాలను వక్రీకరించి బీజేపీ ఎంపీలు యువతను రెచ్చగొట్టొద్దని సూచించారు. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో పొందుపరిచిన 22 భాషల్లో ఏ భాషలోనైనా సివిల్ సర్వీసెస్ పరీక్షలు లేదా ఆయా రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసే హక్కు భారత పౌరులకు ఉంటుందని వినోద్ కుమార్ తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా, రాజ్యాంగం పట్ల అవగాహన లేకుండా



బీజేపీ ఎంపీలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్వేషాలను పెంపొందించే విధంగా మాట్లాడటం విచారకరం అని బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, ధర్మపురి అరవింద్ లకు రాజ్యాంగం పట్ల అవగాహన లేక పోవడం విచారకరం అని ఆయన అన్నారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన 2014 నుంచి 2022 వరకు జారీ అయిన యూపీఎస్సీ పరీక్షల షెడ్యూల్, నోటిఫికేషన్లో కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉద్యోగాల కోసం ఉర్దూలో పరీక్షలు రాస్తున్నారని వినోద్ కుమార్ తెలిపారు. ఉర్దూలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు రాయడం గురించి కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఏమీ కాదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఉర్దూలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలు నిర్వహించారని వినోద్ కుమార్ గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవీ అయినా రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాల్సి ఉంటుందని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.



## మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**జనగామ మే 04 (ప్రజామంటలు):** మెన్స్ క్లబ్ ఫ్యాషన్స్ జనగామ ఆధ్వర్యంలో స్థానిక హైదరాబాద్ రోడ్డులో మెన్స్ క్లబ్ రెడీమేడ్ బట్టల షోరూమ్ వద్ద ఎండా కాలం దృష్ట్యా సుమారు ఒక 500 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా షాపు యజమాని పంకజ్ బజాజ్, కృష్ణ జీవన్ బజాజ్, గీతేష్ బజాజ్ మాట్లాడుతూ.... మెన్స్ క్లబ్ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనేక సామాజిక కార్యక్రమాలకు సంపూర్ణ సహాయం చేస్తుందని, భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేస్తామని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ హనుమాన్ దేవాలయ చైర్మన్ విజయ్ కుమార్ బజాజ్, ఆర్యవైశ్య ప్రముఖుడు అరుగుల శ్రీనివాస్, టి.ఆర్.ఎస్ నాయకులు పంతులు ప్రభాకర్, బాణపురం హనుమాన్ దేవాలయ బృందం హరేరామ హరేకృష్ణ భజన మండలి భక్తులు పంతులు రామేశ్వరి, సముద్రాల రాణి, నాగమణి, బెలదే ధనలక్ష్మి పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో అన్నదాత అతలాకుతలం

### చేతికందిన పంట వర్షం పాలు

**కరీంనగర్ మే 04 (ప్రజామంటలు):** ఆరుగాలం కష్టపడి వరిపంటలు పండించి కొనుగోలు కేంద్రంలో పోసిన రైతులకు అకస్మాత్తుగా వచ్చిన వర్షాల వల్ల ఇన్నిరోజులు



కష్టపడ్డ రైతుల కష్టం నీటిపాలు కావడం, కొనుగోలు కేంద్రంలో సరియైన సౌకర్యాలు, కవర్లు లేక రైతుల బాధలు పట్టించుకునేవారు లేరని రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రంలో టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని, త్వరితగతిన కొనుగోళ్లు జరిపి రైతులను అకాల వర్షాల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రసమయి

**మానకొండూర్ మే 04 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మెన్ మరియు మానకొండూర్ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్. శ్రీనివాస్ నగర్,



జగ్గయ్యపల్లి, వెల్ది, వేగురుపల్లి గ్రామాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని మొత్తం 39 మంది లబ్దిదారులకు గాను రూ. 39,04,526, కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సంధర్భంగా ఆయా గ్రామాల్లోని మహిళలు ఎమ్మెల్యే రసమయి నుదుటిన తిలకం దిద్దుతూ మంగళ హారతులతో, పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మరియు సుడా ఛైర్మెన్ జీ.వి. రామకృష్ణారావు, జడ్పిటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచన, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ తరలింపు

**జనగామ మే 04 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గతవారం రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో118 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించారు. వీరిని గత వారం పరీక్షలు చేసుకున్న 66 మందిని బస్ లో హైదరాబాద్ ఎం.ఎస్. రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కి



బుధవారం తరలించారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు జైన రమేష్, జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణా రెడ్డి, యెడమ సంజీవ రెడ్డి, కార్యదర్శి యెడమ మోహన్ రెడ్డి, తొదుపునూరి వెంకట నారాయణ, రేష్మా, నరేందర్ పాల్గొన్నారు.

## మంత్రి కో న్యాయం.. సామాన్యులకు ఓ న్యాయమా..!

**మల్యాల మే 04 (ప్రజామంటలు):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామిని మంత్రి హరీష్ రావు బుధవారం దర్శించుకున్నారు. కొండ మీద నుంచి ఘాట్ రోడ్డు ద్వారా కిందకు దిగడం ఏంటి అని అన్నారు. గత 5 సంవత్సరాలు గామూసి ఉన్న ఘాట్ రోడ్ వల్ల కొండ దిగువన ఉన్న దుకాణాలు వ్యాపారం మూతపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, ఎన్నో సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కూడా ఇంతవరకు అట్టి ఘాట్రోడ్డు పునః ప్రారంభించలేదని అన్నారు. కనీసం 2 వీలర్ లు కూడా అనుమతి లేకపోవడంతో దాదాపుగా చిన్న చిన్న వ్యాపారస్తులకు నష్టం జరుగుతుందన్నారు. ఇన్ని రోజులగా ఎవరికి ఘాట్ రోడ్డులో ప్రయాణానికి అనుమతి ఇవ్వకుండా మంత్రి కి మాత్రం అనుమతి ఇవ్వడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రవణ్ కుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శులు నులుగొండ సురేష్,గాజుల మల్లేశం, ఓబీసీ మండల అధ్యక్షుడు గుండేటి గంగారాం పాల్గొన్నారు.

## మంచినీరు కల్పించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ

### బిజెపి కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ మే 04 (ప్రజామంటలు):** తీగల గుట్టపల్లి గ్రామపంచాయతీ కరీంనగర్ నగర పాలక సంస్థలో



విలీనమై ఒకటవ డివిజన్‌గా ఆవిర్భవించి మూడు సంవత్సరాలు కావస్తున్నా, కనీసం ఇక్కడి ప్రాంతానికి నీటి వసతి కల్పించలేని దుస్థితిలో నగరపాలక సంస్థ ఉందని బీజేపీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ తెలిపారు.

ఒకటో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భూగర్భజలాలు అడుగంటి నీటి సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్న దృష్ట్యా గత కొన్ని రోజులుగా తన సొంత ఖర్చులతో ట్రాక్టర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసి, డివిజన్లోని ఆయా ప్రాంతాల్లో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించడానికి కార్పొరేటర్ శ్రీనివాస్ కృషి చేస్తున్నారు. డివిజన్ లోని నీటి సమస్య పరిష్కారం కోసం నగర పాలక యంత్రాంగం నేటికీ పనులు ప్రారంభించక పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ముఖ్యంగా తీగలగుట్టపల్లి 1వ డివిజన్ సరస్వతినగర్ లో వేసవి కాలంలో భూగర్భ జలాల స్థాయి తగ్గిపోయి ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. గతంలో మేయర్, కమిషనర్ దృష్టికి ఇక్కడి సమస్యను తీసుకోకపోవడంతో 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నీటి పైప్ లైన్ నిధులు మంజూరు చేస్తామని చెప్పి, గత 4 నెలల కిందట పైప్ లైన్ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేశారని తెలిపారు. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పైపులైన్ పనులు ప్రారంభించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. లోగడ గత వేసవి కాలంలో తన సొంత ఖర్చులతో, ప్రతినిత్యం 15 ట్రాక్టర్ ట్యాంకర్ల నీటిని డివిజన్లోని పలు ప్రాంతాలకు సరఫరా చేయించి, ప్రజలకు నీటిని అందించడం జరిగిందని పేర్కొన్నారు.

నగరపాలక సంస్థ ద్వారా లోగడ రెండు ట్రాక్టర్లతో నీటి సరఫరా చేసేవారని, ఇప్పుడు అది కూడా గతి లేకుండా పోయిందని మండిపడ్డారు. డివిజన్ ప్రజల నీటి ఇబ్బందులు చూడలేక గత 15 రోజుల నుండి సొంత ఖర్చులతో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. వెంటనే నగరపాలక సంస్థ పాలకవర్గం, యంత్రాంగం డివిజన్లోని ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను తీర్చడానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై శ్వేత పత్రం విడుదల చేసిన మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ రూరల్, మే 04( ప్రజామంటలు):** ధాన్యం కొనుగోల్లపై ఆరోపణలు నిరాదారమని, కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి గంగుల కమలాకర్ శ్వేత పత్రం విడుదల చేసారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరి పండక పోవడం, ధాన్యం పండించే రాష్ట్రాలైన తెలంగాణ, పంజాబ్, ఒడిసా, చత్తీస్ ఘడ్, ఆంధ్రప్రదేశ్ వంటి చోట్ల బీజేపీ అధికారంలో లేకపోవడం వల్లనే ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇబ్బందులు సృష్టిస్తుందన్నారు. కేంద్రం సహకరించకున్నా ముఖ్యమంత్రి కేసీఆర్ నిధుల్ని సమకూర్చారని, రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారని, అదే రీతిలో అత్యంత అవసరమైన గన్నీ బ్యాగులను సైతం కేంద్రం ఇంతవరకూ ఒక్క బ్యాగు ఇవ్వకున్నా స్వతహాగా రైస్ మిల్లర్ల వద్దనుండి, సప్లైయర్స్ వద్దనుండి యుద్దప్రతిపాధికన సేకరించి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించడమే కాకుండా, చిన్న ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగిస్తున్నామన్నారు. కానీ కేంద్రం మాత్రం దీనికి పూర్తి విరుద్దంగా రైతులపై కక్ష్య సాధింపు చర్యలు చేపట్టడం శోచనీయమన్నారు. యాసంగిలో రా రైస్ రాదని తెలిసినా అదే ఇవ్వాలని మంకు పట్టు పట్టడం, నేడు కొనుగోళ్లు ఊపందుకునే దశలో దాన్ని అడ్డుకునే విదంగా ఎఫ్.సి.ఐ అధికారులను ఉసిగొల్పి రైస్ మిల్లులపై వెరిఫికేషన్ పేరుతో దాడులు చేస్తూ, ధాన్యం దించకుండా అడ్డుకోవడం వంటి చర్యలతో తెలంగాణ రైతులపై కక్ష్య సాధింపు చర్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. దీనిపై తెలంగాణ ఓట్లతో గెలిచిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించి రైతుల పక్షాన డిమాండ్ చేయాలన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కొత్తపల్లి మండలం ఎలగందల్, చింతకుంట కరీంనగర్ రురల్ మండలం దుర్షేడ్, ముగ్దుమ్పూర్, చెర్లభుత్కూర్, చామన్ పల్లి నగునూర్ గ్రామాల్లో డిసిఎమ్మెస్, ఐకేపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. మంగళవారం సాయంత్రం వరకూ జరిపిన కొనుగోళ్ల వివరాలు, గన్నీబ్యాగుల అందుబాటు వంటి వివరాల్ని వెల్లడించారు,. కొనుగోళ్ల మొదలు పెట్టిన



రోజే బహిరంగంగా ఎన్ని గన్నీ బ్యాగులున్నాయన్నామో చెప్పామన్న మంత్రి నేడు కేంద్రం నుండి ఒక్క బ్యాగు రాకున్నా, 7 కోట్ల 77 లక్షల గన్నీలను రికార్డు స్థాయిలో సేకరించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3525 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, 4,21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 55553 మంది రైతుల దగ్గరినుండి సేకరించామన్నారు. ఈ ధాన్యం విలువ 821 కోట్లు అన్నారు. ఈ డబ్బుల్ని రైతులకు సకాలంలో అందజేయాలంటే మిల్లర్లు గుర్తించాల్సి ఉంటుందని, ఎఫ్.సి.ఐ అధికారులు ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియ పేరుతో మిల్లర్లు ధాన్యం దించకుండా అడ్డుకుంటున్నారని తద్వారా రైతులకు సకాలంలో ధాన్యం సేకరణ, డబ్బుల విడుదల చేయకుండా కుట్ర పన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి గంగులతో పాటు స్థానిక నేతలు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

### ఛలో వరంగల్ - కాంగ్రెస్

## రైతు సంఘర్షణ సభ కరపత్రాలను విడుదల

**కరీంనగర్ మే 04 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ చలో రైతు సంగర్షణ సభ కరపత్రాల విడుదల కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.... ఈ నెల 6న జరుగనున్న రైతు సంఘర్షణ సభకు హాజరు కావడానికి,




పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారని, దేశంలో ఎక్కడైనా రైతుల పక్షాన చేస్తున్న పోరాటానికి రాహుల్ గాంధీ మద్దతు ఇచ్చారని, రైతులకు అండగా నిలిచారని, అందుకే ప్రజలను సమాయత్త పరిచి ఈ సభను విజయవంతం చేయడానికి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పక్షాన రాష్ట్రంలో రైతాంగ సమస్యలపై ముద్రించిన కరపత్రాన్ని నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో విడుదల చేస్తూ రైతు సంఘర్షణ సభకు అత్యధిక సంఖ్యలో జిల్లాలోని రైతాంగం, రైతు మద్దతుదారులు, రైతు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు కదలిరావాలని విజ్ఞప్తి చేస్తూ, నిన్న కురిసిన అకాల వర్షాలకు, ఈదురు గాలులకు జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వరి పంట నేలమట్టం అవడం, నీటిలో తడిచి పోవడం, కాయలు నెల రాలడంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, ఈ పరిస్థితుల్లో ఇప్పుటి వరకు అధికారులు కానీ, టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కానీ పంట దెబ్బతిన్న ప్రాంతాలను పర్యవేక్షించ లేదు, కనీసం సందర్శించలేకపోవడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా భావిస్తూ, సంబంధిత అధికారులు వెంటనే వర్షాల వల్ల దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహెమత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైద్యుల అంజన్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, ఎస్.టి. సెల్ నగర అధ్యక్షులు కుర పోచయ్య, మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీంద్ర చారి, డిసిసి ఆఫీస్ ఇంచార్జ్ గోపు మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏదిక్కు లేని నాకు కేసీఆర్ రసమయి సార్లూ దిక్కయ్యారు

**మానకొండూర్ మే 04 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో తల్లిదండ్రులను కోల్పోయి ఏదిక్కు లేని నాకు సీఎం కేసీఆర్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి సార్లూ దిక్కయ్యి



కళ్యాణలక్ష్మి చెక్కిచ్చి నా పెండ్లి పెద్దలయ్యారు. నాపేరు జూపెల్లి చందన. నా తల్లిదండ్రులు వెంకన్న-పార్వతి అకాల మరణం చెందడంతో నేను అనాథనయ్యాను. మా బంధువుల సహకారంతో నాకు ఇటీవల వివాహం జరిగింది. కనీసం రూ.5 వేలు కూడా అప్పు పుట్టని దయనీయ పరిస్థితి మా కుటుంబానిది. అలాంటి ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న నా పెళ్లికి "కళ్యాణలక్షి పథకం ఓ వరం" లా దొరికింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో స్థానిక మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో నాకు రూ. 1,00,116 కళ్యాణలక్షి చెక్కును నాకు ఇచ్చారు. స్వయంగా ఎమ్మెల్యే రసమయి మా ఇంటికి వచ్చి నాచేతిలో చెక్కును పెట్టడం ఎంతో సంతోషంగా ఉంది. నాలాంటి ఎంతో మంది నీరుపేదల బతుకుల్లో వెలుగులు నింపుతూ, మేమున్నాం అంటూ అండగా నిలిచిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి నేను జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేసిన నవవధువు చందన.



### హనుమాన్ దేవాలయానికి

## 5 వేల విరాళమిచ్చిన ఉడుగుల రమేష్

**జనగామ మే 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం కోమల్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయానికి 5000 వేల రూపాయలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ బుధవారం విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.... హిందు సంస్కృతి ద్వారానే వ్యక్తి నిర్మాణమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కెవిఎల్ఎన్ రెడ్డి, మండల అధ్యక్షులు వల్లల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్ రామకృష్ణ, వెలిశాల రవి, వెంకటయ్య, దవేర రాజు, ముప్పిడి అనిల్, కోడెల యాదగిరి, కొంగరి మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వీధి లైట్లు వేసిన మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు సిపిఎం కృతజ్ఞతలు

**జనగామ మే 04 (ప్రజామంటలు):** ఏసి రెడ్డి నగర్ 5 కార్డు డబల్ బెడ్ రూమ్ కాలనీలో వీధి లైట్లు వేసిన ప్రజాప్రతినిధులకు మున్సిపల్ అధికారులకు సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఏసి రెడ్డి నగర్ డబుల్ బెడ్ రూమ్‌లో వీధిలైట్లు లేక విష సర్పాల మధ్యలో బిక్కుబిక్కు మంటూ రాత్రిపూట జీవనం సాగించారని, వీధి లైట్లు వేయడం ఈ సమస్య పరిష్కారం అయిందని అన్నారు. అలాగే సీసీ సైడ్ డ్రైనేజ్ పూర్తి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, శాఖా కార్యదర్శులు చీర రజిత, నాయకులు మల్లయ్య, ఎర్ర ఇస్సాకు, గుంటి పెల్లి బాలు, రాగల అంజయ్య అరుణ, శాంతమ్మ, సిద్దయ్య, వసంత, లక్ష్మి, బాబా తదితరులు పాల్గొన్నారు.

### ఏపి మాజీ సిఎం కీ.శే. వెంగల్రావు

## శత జయంతి వేడుకలు

### పాల్గొన్న మంత్రి హరీష్ రావు

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల పద్మ నాయక కళ్యాణ మంటపంలో మాజీ ఏపీ సీఎం, మాజీ కేంద్ర మంత్రి జలగం వెంగల్ రావు (100) శత జయంతి కార్యక్రమంలో భాగంగా వారి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే లు డా.సంజయ్ కుమార్, విద్య సాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత, వెలమ సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, కె డీసీసీ జిల్లా మెంబర్ రామ్ చందర్



రావు, సంఘ మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, తదితరులు. అనంతరం టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్ష్మీపతి రావు కూతురు వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

### ఒబిసి సెల్ సమావేశానికి భారీగా తరలిన

## జనగామ కాంగ్రెస్ శ్రేణులు

**జనగామ మే 04 (ప్రజామంటలు):** హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగే ఒబిసి సెల్ సమావేశానికి ఒబిసి సెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. ఒబిసి సెల్ రాష్ట్ర



చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ గాంధీ భవన్ లో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒబిసి సెల్ జాతీయ చైర్మన్ కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ మాట్లాడుతూ.... బి.సి. ల అందరం ఐక్యమత్యంగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు బిసి నాయకులు పోరాటం చేయాలని, దొరల పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా పోరాటం చేయాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మన బతుకులు బాగుపడుతాయని అన్నారు. సమావేశానికి వెళ్లినవారిలో ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, సెల్ జనగామ నియోజకవర్గ చైర్మన్ జానకి స్వామి, చౌడారం ఎం.పి.టి.సి. సలేంద్ర శ్రీనివాస్, మరిగడి ఉప సర్పంచ్ కురాకుల నాగరాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ నాంపెల్లి అశోక్, కర్రె పరుశు రాములు, బత్తిని నిఖిల్, యం. నరేష్, వి. దేవేందర్, ఈర్ల లక్ష్మణ్ కరుణాకర్, సత్యనారాయణ, చందు ఉన్నారు.

జగిత్యాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం నిమిత్తం విచ్చేసిన ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కు పూలమొక్కను అందజేసి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ రాధిక దంపతులు.



# ఉమ్మడి ఉద్యమాలపై పట్టుకోల్పోతున్న లెఫ్ట్ !

వామపక్షాల ఐక్యత అన్నది నినాదంగా మారుతోంది. ఏళ్లుగా ఈ విషయంలో తర్జనభర్జనలే తప్ప కార్యాచరణ లేకుండా పోతోంది. కలసి పోరాడాలన్న ఆకాంక్ష ఉన్నా ముందరి కాళ్లకు బంధం పడుతోంది. ఇతర పార్టీలతో పొత్తులకు వెంపర్లాడుతున్న లెఫ్ట్ నేతలు సంస్థాగతంగా బలహీనం అవుతున్నాయి. గతంలో కమ్యూనిస్టులకు ఉన్న ప్రజాదరణ కాలక్రమేణా కనుమరుగవుతోంది. మారుతున్న కాలానుగుణంగా సిద్ధాంతాలను మార్చుకోకపోవడం కూడా ఒక కారణంగా చూడాలి. వీరు ఎంతసేపూ మరో పార్టీకి తోకపార్టీగా మారడం మినహా గట్టిగా చేస్తున్న ప్రయత్నాలు శూన్యం. అయినా ఆ పార్టీల్లో ఆత్మ విమర్శ అన్నది మచ్చుకైనా కానరావడం లేదు. పోరాటాల్లో ఆరితేరిన లెఫ్ట్ పార్టీలు ఎందుకనో ప్రజల్లో స్థానం సంపాదించుకోలేక పోతున్నారు. లెఫ్ట్ బలహీనం కారణంగా ఇతర రాజకీయ పార్టీలు తమ స్థానాలను పదిలం చేసుకోవడంతో పాటు బలపడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం అవసరం. అందుకు లెఫ్ట్ పార్టీలు విభేదాలు పక్కకు పెట్టి కనీసం కూటమిగా అయినా ముందుకు సాగాలి. విలీనం కావాలన్న ఆశ ఎలాగూ నెరవేరనప్పుడు కూటమిగా ముందుకు సాగాలన్న గట్టి నిర్ణయం తీసుకోవడం లేదు. ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితులను ఎదుర్కొంటోందనీ.. ఈ దశలో వామపక్షాల ఐక్యత అత్యవసరమని పలు వామపక్ష పార్టీల నేతలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు, యువత, మహిళలు, రైతులు, బ్యాంకు ఉద్యోగులు, మేధావులు వేర్వేరు రూపాల్లో నిరసన గళం వినిపిస్తున్నారు. ఇది మరింత విస్తృతమవ్వాలని నేతుల పిలుపునిచ్చారు. భాజపా వ్యతిరేకగళాలు ఒకేతాటి మీదికి రావాలన్న ఆకాంక్ష బలంగా వినిపిస్తున్నా కార్యరూపంలోకి రావడం లేదు. లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులు, మేధావులు, సిద్ధాంత కర్తలు, మైనారిటీలు, దళితులందరూ ఒకే వేదిక మీదకు రావడంపై తక్షణం దృష్టిపెట్టాల్సి ఉంది. వామపక్ష కూటమి విదేశాల్లో విజయాలపై చర్చిస్తున్నా దేశంలో మాత్రం అందుకు అనుగుణంగా అడుగులు పడడం లేదు. ఆర్ఎస్ఎస్ చేతుల్లో కేంద్రం కీలుబొమ్మగా మారిందనీ..మోదీ సర్కారు నియంతృత్వ విధానాలను అవలంబి స్తోందని వామపక్ష నేతలు దుయ్యబడుతున్నా..లాభం లేకుండా పోతోంది. అయితే మతోన్మాదం విషయంలో లెఫ్ట్ రెండు నాల్కల ధోరణితో ఉంది. హిందువులు ఏదైనా చేస్తే దానిని తీవ్రంగా పరిగణించి హిందూ మతోన్మాదం అన్న ముద్ర వేస్తున్నారు. ఈ జాడ్యం నుంచి వారు బయటపడక పోవడంతో హిందువుల్లో లెఫ్ట్ పార్టీల పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇస్లామిక్ టెర్రరిజం విషయంలో కఠినంగా లెఫ్ట్ ఉండలేక పోతోంది. మతోన్మాద రాజకీయాలను భాజపా సర్కారు ప్రోత్సహిస్తోందని.. గత ఏడేళ్లలో మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరిగి పోయాయని అంటున్న వారు ఐఎస్ ఉగ్రవాదుల ఊచకోతను తీవ్రంగా వ్యతిరేకించి అందుకు అనుగుణంగా ఉద్యమించ లేకపోతున్నారు. ఇక లెఫ్ట్ ఐక్యత లేదా విలీనం విషయంలో సిపిఐ ఎప్పుడూ ఉదారంగా మాట్లాడుతుంటుంది. నిజానికి దేశంలో ధనిక, పేద వ్యత్యాసం బాగా పెరిగిపోయింది. కేవలం కొన్ని కుటుంబాలే సంపద ఫలాలు అనుభవిస్తున్నాయి. మోదీ సర్కార్ వచ్చాయక ఆయన తీసుకున్న నిర్ణయాలు కేవలం ధనికవర్గాలకే మేలు చేశాయి. ఆర్థిక మాంధ్యం, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కుల, మత, వర్ణ వివక్ష తీవ్ర రూపం దాల్చాయి. మోదీ ప్రభుత్వం దేశాన్ని విపత్తులోకి నెట్టేసింది. కార్పొరేట్ శక్తుల అనుకూల, ప్రజావ్యతిరేక



విధానాలను అమలు చేస్తోంది. నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల సామాన్య ప్రజల్లో కష్టాల్లో మగ్గుతున్నారు. నల్లధనాన్ని వెలికితీస్తానన్న మోదీ.. ఆ దిశగా చర్యలేవీ చేపట్టలేదు. మహిళలు, దళితులు, మైనారిటీలపై వందల సంఖ్యలో దాడులు పెరిగిపోయాయి. నిరుద్యోగాన్ని నిర్మూలించడంలో మోదీ విఫలమయ్యారు. ఫలితంగా రెండేళ్లలో దేశంలో 3.5 శాతం మేర నిరుద్యోగం పెరిగింది. భాజపా ప్రభుత్వం పూర్తిగా నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోంది. ఈ ప్రభుత్వ వైఖరితో ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఏర్పడింది. రైతులు, కార్మికులు, మహిళలు, మైనారిటీలు, యువత.. ఇలా అన్ని వర్గాల్లోనూ అసంతృప్తి నెలకొంది. దేశ స్ఫూర్తిని పరిరక్షించుకోవడానికి, భాజపా వ్యతిరేక శక్తులను ఐక్యం చేయడానికి ఇదే సరైన సమయం అంటున్న నేతలు అందుకు కార్యాచరణ గురించి చర్చించి ఉంటే బాగుండేది. ప్రతిసారీ జరిగే లెఫ్ట్ సమావేశాల్లో ఐక్యత, ఐక్య పోరాటల గురించి చెబుతున్నా కార్యాచరణ అన్నది లేకపోవడం కారణంగా కమ్యూనిస్టులు ముందుకు సాగడం లేదు. అందుకే ఒక్కో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోతున్నారు. సత్వర రాజకీయ అవసరాలపైనా చర్చించి ప్రజల్లో నమ్మకం కలిగేలా చేస్తే తప్ప లెఫ్ట్‌కు అవకాశాలు లేవనే చెప్పాలి. ఈ క్రమంలో తమ ఆలోచనలకు దగ్గరగా ఉన్న లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలి. వామపక్ష ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించేలా లెఫ్ట్ పార్టీలు ముందుకు రావాలి. కేవలం బిజెపి హిందుత్వాన్ని ప్రోత్సహింస్తోందని చెప్పడం ద్వారా మైనార్టీ ఓట్ల కోసం వెంపర్లాడే రాజకీయాలు మానాలి.

సమస్యలను అజెండగా చేసుకుని పోరాడితే తప్ప ప్రజలు నమ్మరని గుర్తించాలి. ఐక్యతా నినాదాన్ని పక్కన పెట్టి కలసి పనిచేయాలన్న సంకల్పంతో ముందుకు సాగితే తప్ప ప్రజలు నమ్మరు. సమస్యపై పోరాటం ప్రాతిపదికగా కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలి. కనీసం వచ్చే ఎన్నికలు లక్ష్యంగా ఇప్పటినుంచే ఈ రకమైన భావజాలంతో ముందుకు సాగితే ఫలితం ఉండొచ్చు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

“ ప్రజా మంటలు” తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, “ నేటి కథ” శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# సరెండర్

రాత్రి ఎనిమిది గంటలు దాటిపోయింది, ఈ మనిషి ఇంకా ఇంటికి రాలేదు. పోనీలే అదే మన్నా గవర్నమెంటు ఉద్యోగమా అంటే అదీకాక పాయ. ఎందుకు అంత సేపు అక్కడ అని అడిగితే చాలు. ఈ మనిషికి తెగ కోపం కట్టలు తెంచుకు వస్తుంది. రక రకాల ప్రశ్నలు మనసులో మెదిలిస్తూనే. వంట పూర్తి చేసి గుమ్మం వైపు తిరిగి తిరిగి చూస్తోంది మానెమ్మ. ఇంకా ఎందుకు అమ్మ అన్నం పెట్టలేదో అర్థం కాక, అడిగితే ఎక్కడ కసురుకుంటుందో తెలియక పుస్తకాన్ని అటూ, ఇటూ తిప్పుతూ కూర్చుంది చిన్ని.

ఇకలాభం లేదు ఈయన వచ్చేటప్పటికి లేటవుతుంది అనుకుని “చిన్ని, ఇక రా, నీకు అన్నం పెడతా తినేసి పడుకుందు గానీ, నాన్న వచ్చే సరికి ఆలస్యం అయ్యేట్టు ఉంది ” అన్నదో లేదో చెంగు చెంగున ఎగురుకుంటూ లేడి పిల్లలా వాలిపోయింది.

అన్నం కలిపే సరికి వచ్చేశాడు చంద్రం, వస్తూనే ఎప్పటిలాగే ఒక చెరగని చిరునవ్వు. ఎదురుగా చిన్ని ఉన్నప్పుడు ఎప్పుడూ వాదులాడుకోరు ఇద్దరూ, తను కాస్త నిద్రపోయాక కుటుంభ వ్యవహారాల చర్చ జరుగుతుంది. మన వాదులాటలోని విషయాలు పిల్లల పై పడకూడదని వాళ్ళ అభిప్రాయం . చిన్ని కాస్త నిద్రపోయింది,”ఎందుకండి లేని పోనీ శ్రమ, మీలాగే ఇంకా చాలా మంది అక్కడ పనిచేస్తున్నారు. కానీ మీరొక్కరే ఎందుకు లేనిపోనీ పని నెత్తినేసుకుంటారు . మనమేమైనా భాగస్వాములమా ? అందరూ చూడండి, సాయత్రం వరకు చెప్పిన పని చేసి ఎలా ఇంటికీకవచ్చీ వాలిపోతారో ” అంటూ అడగాలనుకున్న విషయాన్ని దాపరికం లేకుండా అడిగేసింది.

“అదికాదు మణి, మనది తుమ్మితే ఊడిపోయే ముక్కు కాదు అంటావు నువ్వు. కానీ ఇందులో మనకి కోపం వచ్చినా మనకే నష్టం, వాళ్ళకు కోపం వచ్చినా మనకే నష్టం . ఎప్పుడూ కాదనకుండా చెప్పింది చేసేవాడు ఉన్నట్టుండి చేయడం కాస్త ఆపితే, వాళ్ళకు మనమే చిన్న చూపు చూడడానికి ఆస్కారం ఇచ్చిన వాళ్ళం అవుతాము. చూద్దాం మెల్లగా నేనే కాస్త దూరం అవుతా “ అంటూ వెల్లకిలా ఇంటి పై కప్పు వైపయికు మళ్ళాడు .

“మీతో ఏదైనా చెప్పాలంటే ఇదే సమస్య నాకు దాన్ని బుర్రకు తీసుకొని అతిగా ఆలోచిస్తారు. మీరు కష్టపడి ఎక్కడైనా ఆరోగ్యం పాడుచేసుకుంటారేమోనని నా భయం తప్ప ఇంకేం లేదు,పడుకోండి” అంటూ మెల్లగా కులుకు తీసింది.

“పాపం పిచ్చిది ఎంతసేపు నాపైనే ఆలోచన తప్ప, సమాజంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదు. ఒక చోట పని పోతే మళ్ళీ అంత సంపాదన వచ్చే చోటు దొరకాలంటే ఎంత కష్టమో ఏం తెలుసు “ అంటూ ఇంతసేపు తెరిచిన కన్నులను అప్పుడే మూసుకున్నాడు.

కాలం చక చకా పరుగులు తీస్తోంది . చంద్రం కాయ కష్టం కూడా పెరిగిపోయింది . చిన్ని కూడా భాగా పెద్దదయిపోయింది . కాలేజీ చదువులకొచ్చేసింది.

కూరగాయాలకు మార్కెట్టు వైపు వెళ్ళి వస్తోంది మానెమ్మ, కాలేజీ గోడకు అటువైపు ఎవరో మాట్లాడుతున్న శబ్దం వినబడింది, అది భాగా తెలిసిన గొంతులా అనిపించింది . ఇంకాస్త చెవులను రెక్కించి విన్నది మానెమ్మ .

“రోజూ ఇలా మనం క్లాసులు ఎగ్గొట్టి కలుసుకోవడం ఎందుకో నాకు నచ్చలేదు “అంది చిన్ని.

‘ఎందు కలా టెన్షన్ పడతావ్, మనమేమైనా తప్పు చేస్తున్నామా “ అంటూ ఒక మగ గొంతు.

“ రేపటి నుండి నువ్వు పిలిచినా నేను రాను “అంటూ దూరంగా వెళ్ళిపోతున్నట్టుంది చిన్ని గొంతు.

“ఏమ్.. ఆగు కాసేపు “అంటూ వినపడింది అతని స్వరం.

ఒక్కసారిగా గుండెలు గుబేలుమన్నాయి మనెమ్మకు. తను మురిపంగా పెంచుకున్న ఒక్కగానొక్క ఆడ బిడ్డ ఇలాంటి పనులు చేయడమేమిటని, లోపల కట్టలు తెంచుకున్న వరద ప్రవాహంగా కనపడింది ఆమెలోని వేదన.

ఐనా ఇది మన చిన్ని గొంతేనా అన్న అనుమానం ఓ మూల మెదులుతోంది. ఇన్నాళ్లు కని, చాకిన బిడ్డ గొంతు ఆ మాత్రం తల్లికి అర్థం కాదా అంటోంది మరోవైపు, నాలుగడుగులు ముందుకు పడి, ఆగిపోతుంది ఆమె నడక.

ఇక ఇంతటి తో చదువు మాన్పించాలని మొదిలింది మరో తలపు. ఈ వేదన ఎటూ వెళ్ళనీక నిలబెట్టేసింది.

ఋఋ–

ఐదింటికల్లా కాలేజి నుంచి వచ్చింది చిన్ని. ఇల్లంతా నిశబ్దంగా ఉంది. ఎప్పుడూ ఏదో ఒక పని చేస్తూ ఇల్లు చక్క బెడుతూ ఉండే అమ్మ కనపడలేదు.

గది వైపు పరుగులు తీసింది చిన్ని, మంచంపై అమ్మ ఓ తెల్లని కట్టుతో పడుకొని ఉంది.కళ్ళలోంచి నీళ్ళు ఉబికి వస్తున్నాయి. “అమ్మా అంటూ “ పరుగున వెళ్ళి ఎదపై వాలింది .

చిన్నిని చూడగానే “ఎడుకలా ఏడుస్తున్నావు? ఏమీ కాలేదు చిన్న దెబ్బలు తగ్గిపోతాయి. నువ్వు వెళ్ళి మొహం కడుక్కో” అంటూ ధైర్యం చెపుతోంది మనెమ్మ..

ఈ విషయం తెలిసి ఆదర బాదరా వచ్చేసాడు చంద్రం.

ఏమైందో చెప్పడంలేదు మనెమ్మ.రాత్రి పడుకునే సమయం అయింది. చిన్ని వెళ్ళి పడుకుంది.

అమ్మ మనసులోని వేదన వాడుక భాషలోని పదాలుగా మారి కన్నీళ్ళ జడిలో తడిసి కలసి చంద్రం ఎదపై చేరిపోయాయి. ఇది కొట్టి, తిట్టి చెప్పే వయస్సు కాదు. అలా చేస్తే ఇంకా ఎక్కువ అయ్యే ప్రమాదం ఉంది. పోనీ చెప్పకుండా ఉందామా అంటే అది ఇంకా ప్రమాదం. అర్థం అయ్యేలా ఆమెకు చెప్పాలి,

........................

ఓ రోజు సాయత్రం చిన్న ఇంటికొచ్చే సమయానికి ఓ లాయర్ నోటీసు టేబుల్ పై ఉంది. మెల్లిగా దాని సీల్ ఓపెన్ చేసి చదవడం మొదలు పెట్టింది చిన్ని ఉన్నట్టుండి తను చదువుతున్నది నిజమేనా అన్న అనుమానం మొదలైంది ఆమెకు.

“ఇదెం బుద్ధి ఈ వయస్సులో ఇలాంటి పని ఎవరైనా చేస్తారా? అయినా వీళ్ళేమైనా యంగ్ ఏజ్ లో ఉన్నారా ? ఇలా చేస్తే బయట మన పరువు ఏమైపోతుందని ఆలోచించారా?” అంటూ రకరకాల ప్రశ్నలు మదిలో మెదులుతున్నాయి.

ఇంతలో లోపల నుండి వచ్చింది మనెమ్మ .”ఏంటి ఇది ?”అంటూ లెటర్ ఎత్తి చూపింది చిన్ని.

“ఏం నీకు చదువు రాదా? చదువుకో, ఐనా దాంతో నీకేం పని లోపలికి వెళ్ళు అంది మనెమ్మ.

“నాకు చదువు రాక కాదు, మీకు తెలివి వుండే ఈ పని చేస్తున్నారా? “ అంది చిన్ని.

“నీలాగా పెద్ద మాటలు నేను చాలా మాట్లాడగలను, నీ వయసెంత, నువ్వెంత. నాకు నీతులు చెప్పే వరకూ వచ్చేవా? ‘అంది కటువుగా.

“నేను చెప్పే స్థాయికి మీరు ఎందుకు దిగజారి పోతున్నారు”,అంది చిన్ని

“ఇక చాలు వెళ్ళు సాయంత్రం మీ నాన్న వచ్చాక మాట్లాడదాం?” అంటూ లోపలికెళ్లింది మనెమ్మ

..................

“చిన్ని... చిన్న..... ఇలా రా అన్నాడు నాన్న, ట్టిగా

“ఏంటి నాన్న “ లోపలి నుండీ ఏడుస్తున్న గొంతుతో చిన్ని “ఇలా రమ్మన్నానా అంటూ గర్జించాడు చంద్రం.

“ఎందుకలా భోంచేయకుండా పడుకొని వున్నావ్ ?”అన్నాడు .

“అదేం లేదు, నాకు ఆకలిగా లేదు “అంటూ కళ్ళలోని నీటిని ఆపుకుంటూ చెప్పింది నాన్నకు .

“ నాన్నా ఈ వయసులో మీరు నన్ను వద్దని కోర్టుకు అప్పగించడం ఏమిటి ? అయినా ఇదేం ఆలోచన ఇప్పటి వరకూ ఏ తల్లి తండ్రులయినా ఇలా చేశారా ? నన్ను వద్దనుకోవడం ఏమిటి నాన్న ?” అంటూ గుక్క తిప్పకుండా ఎడుస్తున్నది చిన్ని .

“ అది కాదు చిన్ని, ఇప్పుడు పిల్లలు తల్లి తండ్రులను వద్దనుకుంటే వారిని పిల్లలు వృద్ధాశ్రమాలలో చేరుస్తారు కదా, అక్కడ వాళు ్ళ సరిగా చూసుకుంటారో లేదో . అలాగే ఇప్పుడు అదే తల్లి తండ్రులు పిల్లలను వద్దను కుంటే అలా ఆశ్రమాలలో చేర్చకుండా. కోర్టుకు అప్పజెప్పడం మంచిది కదా ! అప్పుడు వారి అనుమతి తో నువ్వు ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళ్ళొచ్చు “ అంటూ తలపై చేయి వసాడు చంద్రం.

“అదే ఇప్పుడు, నేనేం చేశానని నన్ను వద్దంటున్నారు ” అంది కోపంగా

“నీకు తెలియదా నువ్వేం చేశావో ? ”అంది మానెమ్మ . వూరుకుండమన్నాడు చంద్రం .

“అదే తప్పు ఏదో తెలిస్తే కదా దాన్ని సరిచేసుకోవడానికి, అయినా చెప్పకుండా ఎలా తెలుస్తుంది ” అంది మళ్ళీ గట్టిగా

“ఇదంతా కాదు చిన్ని నువ్వు ఒకవేళ చెప్పిన తరువాత మారక పోతే మళ్ళీ లేనిపోని ఆగచాట్లు, భాదలు మేము పడలేము . ఈ సారికి మా మాట విను, నీకు అక్కడ అంతా మంచే జరుగుతుంది” అంటూ లేవబోయాడు చంద్రం.

“నాన్న ప్లీస్ నాకు ఏమైందో చెప్పండి నేను మార్చుకుంటాను ”అంటూ కాళ్ళ పై పడింది చిన్ని .

“ఈ రోజు అమ్మ మీ కాలేజీ వైపే వస్తోంది, అక్కడ ఆమెకు కొన్ని మాటలు వినబడ్డాయి . అవి నీ వరకు ఎలా వుంటుందో తెలియదు. కానీ పెంచిన మాకు మాత్రం నరకపు అంచులను చూపెడుతుంది “ అని ఇంకా ఏదో చెప్ప బోయాడు చంద్రం.

ఇప్పుడు కేవలం అది స్నేహమే. రాను రాను అది ఎక్కడికి దారి తీస్తుందో తెలియదు. అప్పుడు మొక్క గా వంచుకోలేక మానుగా మారిందని ఏడ్వడం ఎదుకు చెప్పు. అయినా నిన్ను కాలేజీకి పంపేది క్లాస్ లో కూర్చొని పాఠాలు వినమని, అలా ఎగ్గొట్టి బయట కూర్చొని పిచ్చాపాటికి కాదు ” అంటూ కళ్ళలో నీళ్ళు పెట్టుకున్నాడు చంద్రం .

“చూడు తల్లీ నువ్వు చేసే ప్రతి పని మా పెంపకాన్ని ప్రశ్నిస్తుంది. అలాని సూటి పోటీ మాటలు పడలేము. మేము చేయని తప్పు మా బిడ్డకూడా చేయకూడదు అని అనుకుంటాం . ఇక పై ఆలోచించు మాకు మంచి పేరు తేకపోయినా పర్వాలేదు చెడ్డ పేరు మాత్రం తేవద్దు ” అంటూ అక్కున చేర్చుకున్నాడు.

“మీ భాద నాకు అర్థం అయింది నాన్న ఇకపై మీకు ఎలాంటి ఇబ్బంది తీసుకు రాను. ఇప్పుడు నేను చేసిన ఈ పనిని సమర్ధించుకొను ”అంటూ అమ్మా నాన్నల దగ్గరికి చేరుకుంది.

“సరే .. సరే .. ఇక వెళ్ళి భోజనం చేద్దాం రండి ” అంది మానెమ్మ .

“నాన్న ఫస్ట్ ఆ లెటర్ ఆలోచన ఎవరిది చెప్పండి ”అంది చిన్ని .

”ఇంకెవరిది మీ అమ్మ దే ”అన్నాడు చంద్రం. అమ్మా అంటూ గట్టిగా కౌగలించుకోంది చిన్ని.

సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907

# పాత్రికేయ దిగ్గజం జివి కృపానిధి

## మే 5 - కృపానిధి వర్ధంతి

తెలుగు నేలపై జన్మించి ఆంగ్ల పత్రికారంగంలో ఉన్నత స్థాయికి ఎదిగిన తెలుగు వారు ఎందరో ఉన్నారు. అలా స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం కూడా తమ సత్తా చాటుకున్నారు. ఆంగ్లభాషపై పట్టు, పాత్రికేయ విలువల పట్ల తమ నిబద్ధత నిరూపించు కున్నారు. అలాంటి వృత్తి నిబద్ధత కలిగిన వారిలో చాలా మంది పేర్లు నేటి తరానికీ తెలియవు. లంకా సుందరం, కోటంరాజు పున్నయ్య, మానికొండ చలపతిర్లావు, కోటంరాజు రామారావు, ఖాసా సుబ్బారావు, వరదరాజులు నాయుడు, జి.ఎస్ భార్గవ, జి.కె. రెడ్డి, కుందూరి ఈశ్వరదత్తు, సి. వై.చింతామణి, కె.వి రామశర్మ, మల్లాది రామారావు, జి.వి కృపానిధి, సి.వి.హెచ్ రావు, ఎ.ఎస్ రామన్, మొదలైన వారెందరో మేధావులు ఉన్నారు. వారిలో పలు ఆంగ్ల పత్రికలలో తన సత్తా చాటిన అనుభవశాలి, పత్రికా సంపాదకులు జి.వి. కృపానిధి ఒకరు.




కృపానిధి 1896, జూన్ 24వ తేదీన కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో జన్మించారు. అయన విద్యాభ్యాసం మచిలీపట్నంలో జరిగింది. తరువాత మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఎ.ఆనర్స్ చదివి ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైనారు. మద్రాసు న్యాయ కళాశాలలో చదివి బి.ఎల్.పట్టా పొందారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసు నుండి ఒక ఆంగ్ల దినపత్రిక ప్రారంభించాలని నిర్ణయించుకుని 1928, అక్టోబరు 28 నుండి స్వరాజ్య అనే ఆంగ్ల దినపత్రికను ప్రకటించారు. కృపానిధి పత్రికలో మొదట కార్యాలయ నిర్వహణలో బాధ్యత వహించి తరువాత పత్రికా సంపాదక వర్గంలో సహాయ సంపాదకుడిగా చేరారు. ఆ పత్రిక ప్రారంభం నుండి 1935లో నిలిచిపోయే సమయానికి మూడు నెలల ముందు వరకు ఈ పత్రికలో పనిచేశారు. అయన ఇండియన్ న్యూస్ క్రానికల్ అనే పత్రికను స్థాపించినవారిలో ఒకరు. ఆ పత్రిక 1947-50ల మధ్యకాలంలో వెలువడింది.

కృపానిధి ఈ పత్రికకు అసోసియేటెడ్ ఎడిటర్‌గా వ్యవహరించారు. స్వరాజ్య పత్రికనుండి వచ్చిన తరువాత ఢిల్లీలో దేవదాస్ గాంధీ సంపాదకత్వంలో వచ్చిన హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో స్పెషల్ కరెస్పాండెంట్‌గా ప్రవేశించి కొంత కాలం పార్లమెంట్ కార్యకలాపాలను నివేదించిన విలేఖరిగా ఆ పదవిలో ఉండి, ఆ తర్వాత పత్రిక సంయుక్త సంపాదకునిగా (జాయింట్ ఎడిటర్)గా పనిచేశారు. స్వాతంత్ర్య సమూపార్జన తర్వాత కృపానిధి ఆ పత్రికకు కొంతకాలం అసోసియేట్ ఎడిటర్ హోదాలో కూడ పనిచేశారు. ఆయన సుమారు 15 సంవత్సరాలు హిందుస్తాన్ టైమ్స్ పత్రికలో వివిధ హోదాలలో పనిచేశారు.

హిందుస్తాన్ టైమ్స్ పత్రిక నుండి బయటకు వచ్చి, తర్వాత సౌత్ ఇండియా బుక్ ట్రస్ట్ ఛైర్మన్‌గా మూడు సంవత్సరాలు పనిచేసారు. తన సేవలు పత్రికా రంగానికే పరిమితం కావాలని పునరాలోచించి, తిరిగి పత్రికా రంగంలోనికే వెళ్ళి, బెంగుళూరు నుండి వెలువడే డెక్కన్?హెరాల్డ్ దినపత్రికలో పోతన్ జోసెఫ్ తర్వాత సంపాదకులుగా చేరారు. ఆ పత్రికకు 1958 నుండి 1966 వరకు మధ్య కాలంలో సంపాదకునిగా పనిచేశారు.

డెక్కన్ హెరాల్డ్ పత్రికనుండి విరమించిన తరువాత ఆయన బెంగళూరులోనే తన విశ్రాంత జీవితాన్ని గడుపుతూ ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా వివిధ పత్రికలకు రచనలు చేశారు. పాత్రికేయులుగా, సంపాదకులుగా ఆంగ్ల పత్రికలలో విశిష్ట సేవలందించిన తెలుగువారిగా, కీర్తి ప్రతిష్టలను గడించిన కృపానిధి తమ 75వ యేట 1970, మే 5వ తేదీన బెంగుళూరులో మరణించారు. జర్నలిస్టులకు ఆదర్శనీయులుగా, మార్గదర్శకులుగా నిలిచారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# రైసు మిల్లుల్లో ఎఫ్‌సీఐ తనిఖీల వెనక కుట్ర

**ధాన్యం కొనకుండా రైతులను రోడ్డున పడేసే చర్యలు**

**కేంద్రం తీరుతో ధాన్యం కొనుగోళ్లకు ఆటంకాలు**

**కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్న బీజేపీ**

**మండిపడ్డ మంత్రి గంగుల కమలాకర్**

కరీంనగర్,మే4: రైసు మిల్లుల్లో ఎఫ్‌సీఐ చేస్తున్న ఫిజికల్ వెరిఫికేషన్ వెనక రాజకీయ కుట్ర ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. తనిఖీల పేరుతో ధాన్యం కొనుగోళ్లకు ఆటంకం కలిగించి రైతులు రోడ్లమీదకు వచ్చేలా చేయాలని కేంద్రం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, గోడౌన్ ను ఆయన ప్రారంభించారు. ఎన్ని షరతులు పెట్టినా రాష్ట్ర ప్రభుత్వం 3వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో కేంద్రం...ఎఫ్‌సిఐ అధికారులతో రైస్ మిల్లులపై దాడులు చేయిస్తోందన్నారు. అవసరమైతే ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాక వెరిఫికేషన్ చేయాలని చెప్పారు. మొత్తం 2 వేల 900 మిల్లుల్లో ఒకటి, రెండు మిల్లులు తప్పులు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఆటంకాలు కల్పించడమే వారి లక్ష్యం అంటూ కేంద్రలోని బీజేపీ ప్రభుత్వంపై మంత్రి గంగుల కమలాకర్ ఫైర్ అయ్యారు. తెలంగాణపై కేంద్రం కక్ష పూరితంగా వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోళ్లకు అడ్డుపుల్లలు వేస్తుందని మంత్రి గంగుల విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సేకరించిన ధాన్యం వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసినా కేంద్రం వివక్ష తగ్గించడం లేదన్నారు. ఎఫ్‌సీఐ తనిఖీలకు ఇది సమయం కాదన్నారు. ఇప్పుడు తనిఖీలపేరుతో రైస్ మిల్లులను ఇబ్బందులు పెట్టవద్దని, తద్వారా ధాన్యం కొనుగోళ్లకు ఇబ్బంది అవుతుందని పదే పదే చెపుతున్నా కేంద్రం మొండిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఈ తనిఖీల వల్ల కొనుగోళ్లలో జరుగుతున్న అలస్యానికి కేంద్రం బాధ్యత వహించాలన్నారు. కేంద్రం ధాన్యం కొనకుండా కొర్రీలు వేస్తే.. అన్నదాతల సంక్షేమాన్ని కోరుకునే సీఎం కేసీఆర్ పౌరసరఫరాల శాఖకు రూ.3వేల కోట్లు సమకూర్చారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు లేవని బిజేపీ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. కొత్త గన్నీ బ్యాగులు ఇవ్వడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తున్నది. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే 8 నుంచి 9 కోట్ల గన్నీ బ్యాగులను సమకూర్చుకుందని అన్నారు. ఇవి ఈ నెల 20 వరకు సరిపోతాయన్నారు. కానీ కేంద్రం నుంచి 6.70 కోట్ల గన్నీ బ్యాగులు కావాలని కోరితే.. కేవలం 4.20 కోట్లు మాత్రమే ఇస్తామని చెపుతున్నారని, నిజంగా రైతులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ



బండి సంజయ్‌కు చిత్త శుద్ధి ఉంటే.. గన్నీ బ్యాగులు యుద్ధ ప్రాతిపదికన ఇప్పించాలని డిమాండ్ చేసారు. కోనుగోలు కేంద్రాలు ప్రారంభించడం లేదంటూ మరో ఆరోపణ చేస్తూ.. రైతులను ఆగం చేసే ప్రయత్నాలు ప్రతిపక్షాలు చేస్తున్నాయి. ఈ సీజన్‌లో 6,811 కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని నిర్ణయించగా.. ఇప్పటికే 3,525 ప్రారంభం అయ్యాయని తెలిపారు. వీటి ద్వారా ఈ నెల 3 నాటికి 55,600 మంది రైతులనుంచి 4.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ఈ లెక్కలు తెలియకుండా గుడ్డిగా మాట్లాడుతున్నారని, నేను చెప్పిన దాంట్లో ఎదైనా తప్పు ఉంటే దేనికైనా సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. కేంద్రం ఎన్ని కొర్రీలు వేసినా.. సీఎం కేసీఆర్ ధాన్యంకొంటున్నారని, తద్వారా రైతులు టీఆర్ఎస్‌కు మద్దతగా ఉన్నారని భావిస్తూ ఎఫ్‌సీఐ బృందాలతో తనిఖీలు చేపిస్తుందన్నారు. తెలంగాణ రైస్‌మిల్లులపై జరుగుతున్న దాడుల్లో వంద శాతం బిజేపీ రాజకీయ కోణం ఉందన్నారు. ఎఫ్‌సీఐ చరిత్రలో ఇలాంటి తనిఖీలను చూడలేదన్నారు. ఇప్పుడే ఎందుకు చేస్తుందో చెప్పాలన్నారు. అంతేకాదు.. వారికి సంబంధం లేని విషయంలో జోక్యం చేసుకుంటున్నారని విమర్శించారు.

# వడ్డీ రెట్లు పెంపు

మొదటిపేజీ తరువాయి..

రేట్ల పెంపునకు ద్రవ్యపరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా అంగీకరించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో నిత్యావసరాల ధరలు మరింత పెరుగుతాయని శక్తికాంతదాస్ అంచనా వేశారు. ఎరువుల ధరలు., ఇతర పెట్టుబడి ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశీయంగా గోధుమల దిగుబడి బాగానే ఉన్నప్పటికీ, ఇతర దేశాల్లో కొరత ఇక్కడ ప్రభావం చూపుతోందన్నారు. అంతర్జాతీయంగా వస్తు లభ్యతలో కొరత, మార్కెట్లో ఒడుదొడుకులు తీవ్రమవుతున్నాయని వివరించారు. ప్రపంచ ఆర్థిక పురోగమనం మందగించిందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో వడ్డీరేట్లు పెంచక తప్పలేదని వివరించారు. ద్రవ్యోల్బణం గత మూడు నెలలుగా నిర్దేశిత లక్ష్యం 6శాతం కంటే ఎక్కువగా ఉంది. ఏప్రిల్లో కూడా ఇది ఎక్కువగానే ఉండే సూచనలు కన్పిస్తున్నాయని ఆర్బీఐ గవర్నర్ చెప్పారు. టోకు ద్రవ్యోల్బణం మార్చిలో 6.9శాతంగా నమోదైందని గుర్తు చేశారు. ఈ కారణంగా వడ్డీ రేట్లను పెంచాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే నగదు నిల్వల నిష్పత్తిని 50 బేసిస్ పాయింట్లు పెంచి 4.5 శాతంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ ప్రకటించింది. మే 21 నుంచి ఇది అమల్లోకి వస్తుందని తెలిపింది. దీని ద్వారా బ్యాంకుల నుంచి రూ. 87,000 కోట్ల లిక్విడిటీ రూపంలో తీసుకోనుంది. 2020 మే 22న చివరిసారిగా వడ్డీ రేట్లలో మార్పులు చేసింది ఆర్బీఐ. ఫలితంగా రెపో రేటు చరిత్రలో కనిష్ఠమైన 4శాతానికి దిగొచ్చింది. ఆ తర్వాత వరుసగా 11 సార్లు ద్రవ్యపరపతి విధాన సమీక్ష జరిగినా.. వడ్డీ రేట్లను యథాతథంగానే ఉంచింది రిజర్వ్ బ్యాంక్. ఇప్పుడు మాత్రం అనూహ్యంగా ఎంపీసీ సమావేశం నిర్వహించి.. వడ్డీ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకుంది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ప్రకటనతో మదుపర్లు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిమిషాల వ్యవధిలోనే భారీ స్థాయిలో అమ్మకాలకు దిగారు. ఫలితంగా దేశీయ స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా పతనమయ్యాయి. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ-సెన్సెక్స్ 1000 పాయింట్లకుపైగా క్షీణించి 55 వేల 910 వద్ద ట్రేడవుతోంది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ-నిఫ్టీ 340 పాయింట్లు తగ్గి 16 వేల 730 వద్ద కొనసాగుతోంది. బోర్డు మీటింగ్లో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ప్రకటించారు. చాలా కాలంగా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతోంది ఆర్బీఐ. ఇప్పుడు సడెన్ గా వడ్డీ రేట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆర్బీఐ వడ్డీరేట్లు ప్రకటించనుందన్న వార్తలతో ఉదయం నుంచే స్టాక్ మార్కెట్లు డీలా పడ్డాయి. సెన్సెక్స్, నిఫ్టీ తీవ్రంగా నష్టపోయాయి. సెన్సెక్స్ 970 పాయింట్లకు పైగా, నిఫ్టీ దాదాపు 300 పాయింట్లు నష్టపోయింది. ఇప్పటికీ మార్కెట్లు నష్టాల్లోనే కొనసాగుతున్నాయి. మార్కెట్ ముగిసే సమయానికి మార్కెట్లు మరింత నష్టపోయే అవకాశముందని నిపుణులు తెలిపారు.



# దళితులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## దళితబంధు కింద రైసు మిల్లుకు శంకుస్థాపన
## సెస్ పాలకవర్గ ప్రమాణ స్వీరానికి ముఖ్య అతిథిగా కేటీఆర్

రాజన్నసిరిసిల్ల,మే4: శతాబ్దాలుగా సామాజిక వివక్షకు, అణచివేతకు గురవుతోన్న దళితులు.. సాధికారత, స్వావలంబన సాధించేందు కోసం దళిత బంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందనీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ద
దళిత కుటుంబాల ఆర్థిక అభ్యున్నతిని కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ దళితబంధు పథకానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండలం, పదిరకు చెందిన ముగ్గురు దళిత బంధు లబ్ధిదారులు అక్కపల్లి శివారులో నిర్మించుకోనున్న నాలుగు టన్నుల సామర్థ్యం గల రా రైస్ మిల్లు నిర్మాణానికి మంత్రి కేటీఆర్ భూమి పూజ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయ లబ్ధి కోసమో, ఓట్ల కోసమో ఈ పథకాన్ని ప్రవేశపెట్టలేదన్నారు. సీఎం కేసీఆర్ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా? దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కూలీల నుంచి ఓనర్లుగా, సక్సెస్ ఫుల్ వ్యాపార వేత్తలుగా ఎదగాలనీ మంత్రి ఆకాంక్షించారు. అరవై ఏండ్లుగా దళితుల కోసం అనేక పథకాలు అమలైనప్పటికీ సమాజంలో అత్యధిక మంది దళితులు అట్టడుగునే ఉన్నారని మంత్రి అన్నారు. ఎలాంటి బ్యాంకు గ్యారెంటీలు లేకుండానే నేరుగా లబ్దిదారులకు రూ.10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసే పథకం దేశంలోనే మరెక్కడా లేదని తెలిపారు. లబ్దిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లకు సంబంధించి వ్యాపార నిర్వహణను సొంతంగా చూసుకోవాలని మంత్రి అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సెస్ కార్యాలయంలో సెస్ నూతన పాలకవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. సెస్ చైర్మెన్ గూడూరి ప్రవీణ్ , సభ్యులు పదవీ బాధ్యతల స్వీకరించారు. మంత్రి కేటీఆర్, సాంస్కృతిక సారథి చైర్మెన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్ పర్సన్ ఎన్ అరుణ, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# కేసీఆర్ పాలనతో విసిగిపోయిన జనం



మహబూబ్‌నగర్,మే4: తెలంగాణలో కెసిఆర్ పాలనతో ప్రజలు విసిగి పోయారని, ఆయనతో అయ్యేది కూడా లేదని గ్రహించారని, అందుకే ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పు బీజేపీతోనే సాధ్యమని తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ అన్నారు. తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ రెండో దశ ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగుతోంది.
ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. పాలమూరు ఎడారిగా మారిందని ఆయన అన్నారు. కేసీఆర్ ఇక్కడ ఎంపీగా ఉన్న సమయంలోనూ పాలమూరుకు చేసింది శూన్యమన్నారు. జిల్లాను సస్యశ్యామలం చేస్తానన్న కేసీఆర్ మాటలు మాటలుగానే ఉండిపోయా యన్నారు. పాలమూరు ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, వారి కష్టాలను తెలుసుకునేందుకే పాదయాత్ర చేస్తున్నామన్నారు. గురువారం బిజెపి అధ్యక్షుడు జేపీ నడ్డా వస్తున్నారని, బహిరంగ సభలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఆర్డీఎస్ సమస్య అలానే ఉందని, దళితులకు 3 ఎకరాలు, దళితబంధు లేనే లేదని ఆయన ఆరోపించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదని, ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించక రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఫామ్‌హౌజ్‌లో తాగి పడుకోడానికి అధికారం ఇవ్వలేదని, ముందు వడ్లు కొనుగోలు చేయ్.. అని ఆయన మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికీ ప్రారంభించలేదని, 75 శాతం ధాన్యాన్ని రైతులు నష్టానికి అమ్మేసుకున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో.. కురిసిన అకాల వర్షాల కారణంగా రైతాంగం నష్టపోయిందని, రైతులను రాజులను చేయాలన్నా ఉద్దేశంతో మోడీ మద్దతు ధర పెంచుతూ వస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## కరోనా సమయంలో వైద్య సిబ్బంది సేవలు

# మారువలేనివి

మొదటిపేజీ తరువాయి..

ఇతర రాష్ట్రాలు తెలంగాణలా చేయాలని కేంద్రం సూచించిందని ఇది తెలంగాణకు గర్వకారణం అని ఆరోగ్యమంత్రి హరీష్ రావు అన్నారు. జగిత్యాలకు సీటీ స్కాన్ మిషన్, ఈ



వారంలో కోరుట్ల, చొప్పదండిలో డయాలిసిస్ కేంద్రాలను మంజూరీ చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, నిర్మాణాలను ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. అనంతరం, జగిత్యాల పట్టణంలో వంద పడకల, మాతా శిశు ఆరోగ్య



కేంద్రాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి ప్రారంభించిన ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. ఎంపీ వెంకటేష్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, రవి శంకర్, టీఎస్ఎంఎస్ఐడిసి ,ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి జి. రాజేశాం గౌడ్, డీఎంఇ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, స్థానిక నేతలు జెడ్పి మున్సిపల్ చైర్ పర్సన్ లు దావ వసంత, బోగ శ్రావణి, మల్యాల జెడ్పీటీసీ కొండపాలకల రామ్ మోహన్ రావు, తదితర ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ,వైద్య అధికారులు, సిబ్బందిలతో జరిగిన సమావేశంలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. తెలంగాణ వచ్చినప్పుడు ఆశాల జీతం 1500 ఉంటే కేసీఆర్ గారు 9500 రూపాయలు పెంచారని, ప్రధాని స్వంత రాష్ట్రం గుజరాత్ లో ఆశా వర్కర్ల జీతం 4 వేలు మాత్రమేనని, కాంగ్రెస్ పాలిత రాజస్థాన్ రాష్ట్రంలో 3 వేలు, బీజేపీ అధికారింలో ఉన్న ఎంపిలో ఆశాల జీతం 3 వేలు మాత్రమేనాని ఎద్దేవా చేశారు.
ఇంకా, మీ జీతం కేసీఆర్ గారు 9500 కు పెంచారు. మన రాష్ట్ర గౌరవం నిలబెట్టాలి. జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య 44 శాతం మాత్రమే ఉండగా, కేసీఆర్ కిట్ వచ్చాక 56 శాతం మంది ఎందుకు ప్రయివేటుకు వెళ్తున్నారో వైద్యులు ఆమపరిశీలన చేసుకోవాలని మంత్రి హరీష్ రావు సూచించారు. ఇప్పుఫు అద్భుతంగా 18 కోట్లతో వంద పడకల ఆసుపత్రిని జగిత్యాలలో ప్రారంభించుకున్నం. 12 లేబర్ రూంలు ఉన్నాయి. న్యూ బోర్న్ బేబీ కేర్ సెంటర్ పెట్టాం. పీడియాట్రిక్ కేర్ సెంటర్ ఉంది. తెలంగాణ రాక ముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు 30 శాతం మాత్రమే అయ్యేవి. సీఎం గారు వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసి, కేసీఆర్ కిట్ వంటి పథకాలు వచ్చాక రాష్ట్రంలో 56 శాతానికి పెరిగాయి. 26 శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరిగాయి. కానీ జగిత్యాల 44 శాతం మాత్రమే ఉంది. ఇది ఎందుకు పెరగడం లేదో ఆలోచించాలని కోరారు. వచ్చే ఆరునెలల్లో జగిత్యాలలో 50 శాతానికి పెంచాలని, దీనికి అందరం కలిసి పని చేసి, తల్లీపిల్లల ఆరోగ్యం కాపాడాలని హరీష్ రావు కోరారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెరగాలి. ఆశాలు దీనిపై పూర్తిగా దృష్టి పెట్టాలి. 56 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరగాలి. కొన్ని జిల్లాల్లో తెలంగాణ వచ్చాక ప్రయివేటు ఆసుపత్రులకు తాళాలు పడుతున్నాయి.

### ముహూర్తాల గోడవలకు అయ్యగార్లే కారణం:మంత్రి హరీష్

“దుబ్బాకలో ప్రభుత్వ ఆసుపత్రి పెట్టాక 3-4 గెనకాలజిస్టు ఆసుపత్రులకు తాళాలు పడ్డాయి. ప్రయివేటు ఆసుపత్రులతో పోటీ పడి వైద్యం అందించాలి. ప్రయివేటు కన్నా చక్కటి ఆసుపత్రి ఇక్కడ కట్టినం. అన్ని సౌకర్యాలు కల్పించినం.
నార్మల్ డెలివరీకి ఆశాలు, డాక్టర్లు, ఎ.ఎన్.ఎంలు కృషి చేయాలి. కలెక్టర్ గారు, ప్రజా ప్రతినిధులు అయ్య గార్లతో మాట్లాడి ముహూర్తాల గోల లేకుండా చూడాలని కోరారు..

# పెద్దాపరేషన్లకు బాధ్యులు అయ్యగార్లు..

మొదటిపేజీ తరువాయి..

జరుగుతుందని, సిజేరియన్లను తగ్గించాలని ఆదేశించడం జరిగింది..ఇందులో ఎలాంటి తప్పులేదు.
అయితే ఇందులో అయ్యగార్లకేం సంబంధం..అంటారా? బ్రాహ్మణులను బాధ్యులు చేస్తూ, అవమానకారంగా మాట్లాడిన హరీష్ రావు బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బ్రాహ్మణ సంఘం తరఫున మురళీధర్ రావు దేశపండె డిమాండ్ చేశారు. జగిత్యాలలో జరిగిన వైద్యం, ఆరోగ్యం పై అధికారులతో జరిగిన ఒక సమీక్షలో...ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు ఎందుకు ప్రభుత్వ లక్ష్యాన్ని అధిగమించడంలేదని మహిళా వైద్యులను మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. దీంతో ఓ మహిళా డాక్టర్ అమాయకంగా మా తప్పేం లేదు సార్...అయ్యగార్లదే తప్పంతా అని చెప్పుకొచ్చింది...దీంతో మంత్రి హరీష్ రావు కలెక్టర్ ను ఆదేశిస్తూ...ఇక్కడ ఉన్న అయ్యగార్లతో మీటింగ్ పెట్టి వాళ్ల సంగతి చెప్పదని హుకుం జారీ చేయడం బాధ్యతా రాహిత్యం మనీ ఆయన విమర్శించారు. ఆయన ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ, జిల్లాలో సిజేరియన్ లకు బాధ్యత అంతా అయ్యగార్లదేనట...ఎందుకంటే ప్రసవం కోసం కాకుండా సిజేరియన్ ఆపరేషన్ లకు ముహూర్తాలు పెడుతున్నారట..ఇలా పెట్టడం వల్లనే జిల్లాలో నార్మల్ డెలివరీలు జరగడం లేదు. కనుక, ఆ ప్రభుత్వ, ప్రైవేట్ డాక్టరమ్మ చెప్పినట్టుగా... అయ్యగార్లు ముహూర్తాలు పెట్టొద్దు..ఇందుకుగాను కలెక్టర్ వెంటనే మీటింగ్ పెట్టి అయ్యగార్ల సంగతి చూడాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు. ఇవన్నీ మూఢ నమ్మకాలు, వారి సంపాదన కోసం...శాంతుల పేరిట వేలాది రూ.లు వసూలు చేసేందుకే అని ఎద్దేవా చేశారు. ఇక్కడ మంత్రి హరీష్ రావు ఒక విషయం ఆత్మావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. మంచి ముహూర్తంలో ప్రసవించాలని తల్లితండ్రులు కోరినట్టుగా ముహూర్తం పెడుతున్నారే అనుకుంటే...ఇందులో అయ్యగారి స్వార్థం ఏమిటన్నది ఆలోచించాలి..మంచి ముహూర్తం పెట్టినపుడు ఇక శాంతులవైపు, హోమాల వైపు ఎవరు ఆలోచిస్తారని మురళీధరరావు దేశపాండే ప్రశ్నించారు.
ఇక మరో విషయం కూడా ఆలోచించాలి...రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ యజ్ఞ,యాగాదులు, యాదాద్రి అద్భుతాలు, హోమాది కార్యక్రమాలు చేస్తున్నారు కదా అవీ మూఢనమ్మకాలు అంటే ఒప్పుకుంటారా? ఈ రోజు కూడా మీరు రాగానే పవిత్ర పుణ్యక్షేత్రం కొండగట్టుకు వెళ్లి దర్శించుకోవడం మూఢనమ్మకం అంటే మీరొప్పుకుంటారా? యూనివర్సిటీలలో జ్యోతిష్యం లాంటి కోర్సులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. హరీష్ రావు బ్రాహ్మణులకు క్షమాపణ చెప్పాలని బ్రాహ్మణుల తరఫున డిమాండ్ చేశారు.

# కాకతీయ వర్సిటీలో విద్యార్థులు పాట్లు

వరంగల్,మే4: కేయూ ఎగ్జామ్ బ్రాంచ్ దగ్గర సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు రోజూ పడిగాపులు కాస్తున్నారు. చదువు పూర్తయినా సర్టిఫికెట్లు రాలేదంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకోలేకపోతున్నామని తెలిపారు. దీంతో కాకాతీయ యూనివర్సిటీ పరిధిలో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ, పీజీ పూర్తయి నెలలు గడుస్తున్నా వర్సిటీ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ చదవుతున్నారు. అయితే ఇప్పటికే చదువు పూర్తైనవాళ్లు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసి, కొన్ని నెలలుగా కేయూ ఎగ్జామ్ బ్రాంచి చుట్టూ తిరుగుతున్నారు. ఆన్ లైన్ లో తత్కాల్ సర్టిఫికెట్ కోసం 1.000 అదనంగా చెల్లించినా నిర్ణీత గడువులోపు సర్టిఫికెట్లు అందడం లేదంటున్నారు కొందరు విద్యార్థులు. దూర ప్రాంతం నుంచి రావాలంటే చార్జీలకు ఇబ్బంది అవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేయూ ఎగ్జామ్స్ బ్రాంచీలో ఎక్కువగా తాత్కాలికంగా పనిచేసే సిబ్బంది ఉన్నారు. వీళ్లకు ఆన్ లైన్ పనుల పై సరైన అవగాహన లేకపోవడంతో దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పరీక్షల విభాగంలోని చాలామంది రిటైర్డు అయ్యారు. వాళ్ల స్థానంలో కొత్తవారిని నియమించక పోవటంతో సర్టిపికెట్ల జారీ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఎగ్జామ్స్ రిజల్ట్ రాగానే మోమోలు కాలేజీలకు పంపిస్తామని కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీలత అన్నారు.

## మోకరిల్లైనా పసుపు బోర్డు

# తేవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

రైతులకు సమాధానం చెప్పాలన్నారు. పసుపు రైతుల ఆత్మగౌరవాన్ని అరవింద్ ఢిల్లీలో తాకట్టు పెట్టారన్నారు. నగరంలోని ఖిల్లా రామాలయాన్ని ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ టెంపుల్ ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న నేపథ్యంలో ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఆమె వెంట టీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు బిగాల గణెశిష్ గుప్తా, జీవన్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ అరవింద్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నిజామాబాద్ ప్రజలకు ఎంపీ అర్వింద్ చేసింది ఏమీ లేదన్నారు. పసుపు బోర్డు కోసం 2016లో పార్లమెంట్‌లో ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశామన్నారు. రాందేవ్ బాబాను తీసుకొచ్చి ప్లాంట్ పెట్టాలని కోరామని చెప్పారు. అరవింద్ తప్పుడు ప్రచారాలు చేసి ఎంపీ సీటు గెలిచారని కవిత ఆరోపించారు. మూడేళ్లలో అరవింద్ ఏం చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఉచిత మాటలతో అరవింద్ టైమ్‌పాస్ చేస్తున్నారని, మూడేళ్లలో ఆయన నియోజకవర్గానికి రెండు కోట్ల రూపాయలు కూడా తీసుకు రాలేదని విమర్శించారు. ఒక్కో పసుపు రైతుకు రూ. 200 కూడా రావని కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్‌లో చేసేది రైతు సంఘర్షణ సభ కాదని.. రాహుల్ సంఘర్షణ సభ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రాహుల్ గాంధీ తెలంగాణ గురించి ఒక్కసారి కూడా పార్లమెంటులో మాట్లాడ లేదని.. ఇప్పుడు వరంగల్ వచ్చి ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. ఇప్పుడు తెలంగాణ టూరిస్ట్ స్పాట్ అయిందని.. ఎన్నికలు వస్తున్నాయి కదా... ఎవరో వస్తారు, ఏదో యాత్ర చేస్తారని అన్నారు. బీజేపీ అబద్దాలు చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను రెచ్చగొట్టడం తప్ప తెలంగాణకు చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ఇక్కడ 27 శాఖల్లో 80 వేల ఉద్యోగాలు ఇస్తున్నామని.... కేంద్రంలోని ఖాళీలను భర్తీ చేయించాలని సూచించారు. రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధిని పోల్చి చూడాలని.. దేశంలో మధ్యతరగతి ప్రజల ఖర్చు 50 శాతం పెరిగిందని కవిత తెలిపారు. ఓయూ సభపై విపక్షాలది అనవసర రాద్ధాంతమన్నారు. వరంగల్‌లో జరిగేది రైతు సంఘర్షణ యాత్ర కాదని.. రాహుల్ సంఘర్షణ యాత్ర అని అన్నారు. కేంద్ర బలగాలను చాలా చూసామన్నారు. రెచ్చగొట్టేది బీజేపీ నేతలదని..తమది శాంతి పంథానన్నారు. తమ మీద దాడి చేస్తే ఉరుకుంటామా? అని ప్రశ్నించారు.వరి కొనుగోలుపై పార్లమెంటులో లేవనెత్తాలని.. తెలంగాణ రైతులను ఆదుకోవాలని తాము రాహుల్ గాంధీని కోరినా స్పందించలేదన్నారు. ఇప్పుడు వరంగల్‌లో రాజకీయాలు చేయడానికి ఇక్కడకు వస్తున్నారన్నారు.



కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన ఆరోగ్య మంత్రి హరీష్ రావు. వెంట మంత్రి కొప్పుల ఈశ్వర్, మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, చొప్పదండి శాసన సభ్యులు సునకే సుంకే రవిశంకర్

# వ్యవసాయ మార్కెట్ నిర్మాణాలకు ప్రాధాన్యం

**ఉన్న మార్కెట్ల ఆధునీకరణకు చర్యలు**
**కేంద్రం వెనక్కి తగ్గినా ధాన్యం కొనుగోళ్లు**
**వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

ఖమ్మం,మే4: రైతుల సౌకర్యార్థం అవకాశం ఉన్న ప్రతి చోట వ్యవసాయ మార్కెట్ నిర్మాణాలకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఎన్నికష్టాలు వచ్చినా సిఎం కెసిఆర్ధాన్యం సేకరణకు ముందుకు వచ్చారని అన్నారు. ధాన్యం సేకరణలో కేంద్రం మోసం చేసిందన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు పల్లా రాజేశ్వర్ రెడ్డి, తాతా మదు మదుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ లు పాల్గొన్నారు. సభలో నిరంజన్ రెడ్డడి మాట్లాడుతూ..ఇక్కడ మార్కెట్ నిర్మాణంతో ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు ఉంటాయని, యాసంగిలో పండిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ లకు రిజర్వేషన్ కల్పించిందని, మద్దులపల్లి మార్కెట్ ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఉన్న మార్కెట్‌లను ఆధునీకరిస్తూ.. కొత్త మార్కెట్‌లను ఏర్పాటు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ లోకంలో ఏమీ లేకున్నా నడుస్తది కానీ వ్యవసాయం లేకుంటే నడవదు అని ఆయన వ్యాఖ్యానించారు. గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల వ్యవసాయం కుదేలైందని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ముందు చూపుతో వ్యవసాయం వృద్ధిలోకి వచ్చిందని, భాద్యత లేని రాజకీయ పార్టీలు అనేక రకాలుగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ వ్యవసాయం భారతదేశంలో మొదటి వరుసలో ఉందని, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. రైతు బీమా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడా లేదని, మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమన్నారు.

## ప్రాణహిత-చేవెళ్లకు అడ్డుపడింది కేసీఆరే

వికారాబాద్,మే4: ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు అడ్డుపడింది కేసీఆరేనని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.. మద్యం, డబ్బులు ఎన్ని కురిపించినా ప్రజల గుండెల్లో నిలిచి ఉన్న వ్యక్తికి విజయం ఖాయని తెలిపారు.. రాష్ట్రంలో కేసీఆర్ అంటే అసహ్యించు కొంటున్న వారు నాకంటే ఎక్కువగా మీకు తెలుసని సెటైర్లు వేసిన ఆయన.. కాంగ్రెస్ కు ఓటు వేస్తే టీఆర్ఎస్ ఓటు వేసినట్లే అని ఆరోపించారు. ఆత్మ గౌరవం, ధర్మం మాత్రమే ప్రజల హృదయాల్లో స్థానం ఉంటుందన్నారు ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఇక, రైతుబంధు పేద రైతులకు మాత్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన జీవితంలో వెలుగులు నింపాలని అంటే బీజేపీ జెండాను ఎగుర వేయాల్సిందేనని పిలుపునిచ్చారు. ఇక, సెల్‌ఫోన్ ఒక ఏకే-47 లాంటిది.. దాని ద్వారా ప్రజలకు మంచి చేసే సందేశాలు పంపించానలి బీజేపీ మండల శిక్షా శిబిరానికి హాజరైన కార్యకర్తలకు ఈటెల రాజేందర్ సూచించారు. మంచి పాలన కోసం ప్రధాని మోడీ తాపత్రయమంతా అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో బీజేపీ కార్యకర్తల శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఈటలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన... మోడీ జనం కోసం జన్ ధన్ అకౌంట్లు తెచ్చారన్నారు.



జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపు రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, కథలాపూర్ జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు

## వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి, కరపత్రం ఆవిష్కరణ

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** ఈ నెల 11న జగిత్యాల పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవం జరుగనున్నది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు ఎరవల్లి సురేష్ కరపత్రం ఆవిష్కరించారు. ఉదయం ఎనిమిది గంటల నుండి నిర్వాహకులు మాట్లాడుతూ.... ఈ నెల 11న అఖండ భజన, మాతలచే సామూహిక కుంకుమార్చనలు నిర్వహించబడునని, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా 30 మందికి అమ్మవారి చీర ను శేష వస్త్రాలు అందజేయ



బడునని, విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. పాల్గొన్న వారికి రుద్రాక్షలు అందజేయ బడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిగే పురుషోత్తం, అర్వపల్లి రాజేందర్, పబ్బా శ్రీనివాస్, సామ పద్మ, నీలి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## షష్టి పూర్తి మహోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**ఇబ్రహీంపట్నం మే 05 (ప్రజామంటలు):** మండల ఎంపీపీ భీమేశ్వరి జగన్ రావు తల్లి తండ్రులు జాజాల గోపాల్ రావు -రాధ షష్టి పూర్తి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని షష్టి పూర్తి జరుపుకుంటున్న దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఛైర్మన్ లోక బాపు రెడ్డి వారితో పాటు కథలాపూర్ మండల



జడ్పీటీసీ నాగం భూమయ్య, కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ అన్నం అనీల్, మదాపూర్ సర్పంచ్ రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం

### ఎమ్మెల్యే ముఠా గోపాల్, సునీతా లక్ష్మారెడ్డిల పూజలు

**సికింద్రాబాద్ మే 04 (ప్రజామంటలు):** ముషీరాబాద్ లోని శ్రీ మహంకాళి ఆలయ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి ఆధర్యంలో లోక కళ్యాణార్థమై శ్రీ శ్రీనివాస స్వామి కళ్యాణమహోత్సవం ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా



హాజరైన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల జీయర్ స్వామి వేద మంత్రోశ్చరణాల మధ్య శ్రీస్వామి వార్ల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సుప్రియా నవీన్ గౌడ్, టీ ఆర్ ఎస్ స్టేట్ మాజీ సెక్రటరీ ఎడ్ల హరిబాబు యాదవ్, శ్రీగౌరి శంకర ఆలయ కమిటీ ఛైర్మన్ పి.శ్రీధరా చారి, ఐఎన్టీయూసీ రాష్ట్ర సెక్రటరీ నల్లవెల్లి అంజిరెడ్డి, టీఆర్ఎస్ భోలక్ పూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కళ్యాణోత్సవానికి హాజరైన అతిధులను ఆలయ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి శాలువాతో సత్కరించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు లక్ష్మన్ గౌడ్, సాంబశివరావు, భాస్కర్ చారి, సంపత్ కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## బాలికను పరామర్శించిన జెడ్పీ చైర్మెన్ దావ వసంత

**కథలాపూర్ మే 04 (ప్రజామంటలు):** ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్సపొందుతున్న బాలికను జిల్లా జెడ్పీ దావ వసంత బుధవారం పరామర్శించారు. తాండ్రియాల గ్రామానికి చెందిన టీఆరెఎస్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు మంచాల మహేష్ కూతురు కడుపు నొప్పితో బాధపడుతుండదంతో జిల్లా కేంద్రంలోని అరుణ హాస్పిటల్లో గ్రామ సర్పంచ్ గంగ ప్రసాద్ సహాయంతో చేర్పించారు. కాగా వైద్యులు అత్యవసరంగా అపండిసైటీస్ ఆపరేషన్ చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా జెడ్పీ చైర్మన్ దావ వసంత బాలికను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని జెడ్పీ దావ వసంత డాక్టర్లకు సూచించారు. ఆమె వెంట రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపు రెడ్డి, జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.



## గాలి, వానతో ధర్మపురి విద్యుత్ శాఖకు భారీ నష్టం

**ధర్మపురి మే 05 (ప్రజామంటలు):** మండలంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన ఉరుములు పిడుగులతో కూడిన గాలివాన రావడంతో విద్యుత్ లైన్లలో చెట్టుకొమ్మలు విరిగి





పడి, స్తంభాలు వంగిపోయి, ఇన్సులేటర్లు పగిలిపోయి, స్తంభాలు ఇరిగిపోయి అర్ధరాత్రి 1:00 గం. నుండి ఉదయం 6:00 వరకు కరంటు సరఫరాలో అంతరాయాలు ఏర్పడినవి. లైన్లలో ఏర్పడిన సమస్యలను సరిచేసి కరంటు సరఫరా పునరుద్ధరించడం జరిగింది. దీని వలన మండలంలో సుమారుగా 15 స్తంభాలు విరిగిపోయినవి. 30 ఇన్సులేటర్లు పగిలిపోయినవి. 10 ట్రాన్సుఫార్లు పిడిగు పాటుకు కాలిపోయినవి. సంస్థకు సుమారుగా నాలుగు లక్షల పైగా ఆస్తి నష్టం జరిగిందని అధికారులు తెలిపారు.



ఎడిఈ సింధూర్ శర్మ, ఏఈ లు మనోహర్, అశోక్, క్షేత్రస్తాయిలో డామేజీలను పరిశీలించి, సిబ్బందితో పనులను చేయించి సరఫరాను పునరుద్దరించడం జరిగింది.

## ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ మే 04 (ప్రజామంటలు):** జిల్లా వ్యాప్తంగా బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు సెంటర్ల ద్వారా



షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిలుకూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. సైదాపూర్ మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.... బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షాల మూలంగా అన్నదాతలు ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. వరి కోతలు మొదలై 20 రోజులు దాటినా ధాన్యం కొనుగోలు సెంటర్లు పూర్తి స్థాయిలో ప్రారంభించక పోవడంతో వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లుతుందని అన్నారు. జిల్లాలో 352 కొనుగోలు సెంటర్లు ప్రారంభిస్తామని ఆర్భాటంగా ప్రకటించిన పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ మాటలు నీటి మూట లేనని స్పష్టమైందని అన్నారు. ఈ రోజు వరకు కనీసం సగం కొనుగోలు సెంటర్లు కూడా ప్రారంభించక పోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రారంభించిన సెంటర్లలో కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని నిలువ నీడ కోసం టెంట్లు, తాగడానికి నీళ్ళు, అకాల వర్షాలు వస్తే ధాన్యాన్ని కాపాడుకోవడం కోసం టార్పాలిన్ ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్నటువంటి అన్ని కొనుగోలు సెంటర్లు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా, కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెలమరెడ్డి రాజిరెడ్డి జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్ నాయకులు సమ్మయ్య, రాజు మల్లేష్ పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న రైతులను ఆదుకోండి

**గొల్లపల్లి మే 04 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలములో అకాల వర్షానికి దెబ్బ తిన్న వరి ధాన్యం ను గొల్లపల్లి మార్కెట్ కమిటీ కి వచ్చి పరిశీలించి రైతులతో మాట్లాడి నష్ట వివరాలను అడిగి తెలు సుకున్న అడ్లూరి లక్ష్మణ్, అనంతరం మాట్లాడుతూ మూడు రోజుల్లోనే ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని సీఎం కెసిఆర్ ప్రకటన చేసి ఇరవై రోజులు





దాటినా ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో కొనడం ప్రారంభించలేదు అని ఇదేనా రైతుల పట్ల తనకున్న చిత్త శుద్ధి అని ఎద్దేవా చేశారు.

సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం లో అకాల వర్షానికి ధాన్యం మొత్తం తడిస్తే కనీసం ఉదయం 11 దాటిన ఇప్పటి వరకూ ఒక్క జిల్లా స్థాయి అధికారి గానీ, మండల స్థాయి అధికారి గానీ, మార్కెట్ కమిటీ అధికారులు గానీ మార్కెట్ కి వచ్చి రైతుల సమస్యను అడిగిన పాపాన పోలేదు అని రైతులు అంటే వారి బాధలు అంటే ఇంత చిన్న చూపు దేనికి అని ప్రశ్నించారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా రెండు రోజుల్లో రైతుల వద్ద నుండి మొత్తం కొనుగోలు చేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికి చాలా కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు మొదలు పెట్టలేదు అని, గన్ని సంచులు ఇప్పటికీ సరఫరా చేయలేదని ఇప్పటికే వర్ష సూచనలు ఉన్నట్లు అధికారులు ప్రకటించారు అని ఇంకెప్పుడు రైతుల ధాన్యాన్ని కొంటారు అని ఇదేనా మీరు చెప్పే రైతు సంక్షేమం అని ఎద్దేవా చేశారు. ఆరుగాలం కష్టంచేసి పండించిన తడిసిపోవడంతో అన్నదాతలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు అని అన్నారు, ఇప్పటికైనా పంట నష్ట వివరాలను తెలుసుకుని తడిసిన ధాన్యం కొనుగోలు మీద ప్రకటన చేసి రైతులకు ఒక భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమం లో లక్ష్మణ్ కుమార్ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచ్లు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, మాజీ సర్పంచ్ లు కాసారపు అరవింద్ గౌడ్, నాయకులు నెరెళ్ల మహేష్, కొండ వెంకటేష్ గౌడ్, కస్తూరి హరి కిరణ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు మంత్రి హరీశ్ రావు హామీ

**జగిత్యాల మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉద్యోగులకు,ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు, జర్నలిస్టు లకు నగదు రహిత వైద్య సదుపాయాల కోసం వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు హామీ ఇచ్చినట్లు టీ ఉద్యోగుల జేఏసీ గౌరవ అధ్యక్షుడు, తెలంగాణ పెన్షనర్ల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో మాతా శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు వెల్ నెస్ సెంటర్ ఏర్పాటుతో పాటు పెన్షనర్ల వివిధ సమస్యలపై హరి అశోక్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ప్రతినెలా పెన్షనర్లకు ఫస్ట్ తారీకునే పెన్షన్ డబ్బులు అందేలా ఆర్థిక శాఖకు ఆదేశాలివ్వాలని, అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహితంగా వైద్య సేవలు అందించాలని ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం టికెట్లలో పెన్షనర్లకు, సీనియర్ సిటిజన్స్ కు రాయితీ కల్పించాలని, వ్యవసాయ మార్కెట్ పెన్షనర్లకు 010 కింద పెన్షన్ చెల్లించాలని, మార్కేట్ కమిటీ, సహకార, దేవాదాయ శాఖ, సింగరేణి, గ్రంథాలయ, వాటర్ వర్క్స్ పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెన్షనర్లకు ప్రతినెలా ప్రభుత్వం ఇచ్చే జీవన భృతి పెన్షన్ కాగా దానిపై ఆదాయపు పన్ను వసూలు చేయడం సరికాదని, తెలంగాణ ప్రభుత్వం తరపున పెన్షనర్లకు ఆదాయపు పన్ను మినహాయింపు నకు కేంద్రానికి సిఫార్సు చేయించాలని ఆ వినతి పత్రంలో హరి అశోక్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పేన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సహాయ అద్యక్షుడు పి.సి. హన్మంత రెడ్డి, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాథం, దిండిగాల విఠల్, వొద్దినేని పురుషోత్తం రావు, పబ్బా శివానంద%శీ%, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, మల్యాల అధ్యక్షుడు యాకూబ్, సత్యనారాయణ, కరుణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ వేళ అందరితో మమేకంగా మంత్రి తలసాని

**సికింద్రాబాద్ మే 04 (ప్రజామంటలు):** రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ రంజాన్ పర్వదినాన్ని పురస్క రించుకొని బన్సీలాల్ పేట సామాన్య కార్యకర్తల ఇంటికి సైతం వెళ్ళి, పండుగ శు భాకాంక్షలు తెలిపారు. సామాన్య కార్యకర్త, నాయకుడు అన్న బేదం లేకుండా మంత్రి ముస్లిం బస్తీ వాసులతో మమేకం కావడం అందరిని ఆకట్టుకుంది. బస్తీలోని సీనియర్ పార్టీ కార్యకర్త ఎండి.అబ్బాస్ ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులను అప్యాయంగా పలకరించి, రంజాన్ ఈద్ ముబారక్ చెప్పారు. ఫ్యామిలీ మెంబర్స్ ఇచ్చిన రంజాన్ తీపి వంటకం షీర్ కుర్మా తిని, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, ఫాతిమా బీ, మైనార్టీ విద్యార్థులు నజ్మా, సుమయా, అస్మా తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడుతున్న ప్రస్తుత తరుణంలో స్టూడెంట్స్ పోటీ పరీక్షలకు బాగా ప్రిపేర్ అయి, జాబ్ సంపాదించాలంటూ... మంత్రి తలసాని ఈ సందర్భంగా వారికి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

మంత్రి స్వయంగా తమ బస్తీకి వచ్చి రంజాన్ గ్రీటింగ్స్



చెప్పడం ఆనందంగా ఉందని, సామాన్యుల నాయకుడు మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు తమ మైనార్టీల మద్దతు ఎప్పటికీ ఉంటుందని ఎం.డీ. అబ్బాస్ పేర్కొన్నారు.



## మంత్రి హరీష్ రావు పర్యటన

### రైతు ఐక్యవేదిక నాయకుల ముందస్తు అరెస్టులు

**మల్యాల మే 04 (ప్రజామంటలు):** మంత్రి హరీష్ రావు కొండగట్టు, జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా రైతు ఐక్యవేదిక నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పెగడపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. పంటల కొనుగోలు, షుగర్ ఫ్యాక్టరీ, రుణమాఫీ విషయాలపై అడ్డుకుంటారనే అనుమానంతో ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్ కి రాత్రికి రాత్రి అరెస్ట్ చేయడం రైతు సమస్యలపై ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారాని అన్నారు. మంత్రి వెళ్ళిపోయే వరకు పోలీస్టేషన్లలో ఉంచుకొని మూడు గంటల ప్రాంతంలో వారిని వదిలి పెట్టారు. ఇట్టి చర్యలను ఖండిస్తున్నామని రైతు ఐక్యవేదిక నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు నేరెళ్ళ భూమారెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, కెల్లేటి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఇంటికి తిరిగి రంజాన్ శుభాకాంక్షలు

### తెలిపిన సర్పంచ్ రావుల రమేష్

**తిమ్మాపూర్ మే 04 (తిమ్మాపూర్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తూలాపూర్ గ్రామంలో రంజాన్ పర్వదిన పండుగను పురస్కరించుకొని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు గ్రామ సర్పంచ్ రావుల రమేష్ ముస్లిం మైనారిటీల ప్రతి ఇంటికి తిరిగి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా మక్కా మసీద్ ప్రెసిడెంట్ సయ్యద్ శౌకత్ అలి , సయ్యద్



మొహిద్దిన్, సయ్యద్ హుస్సేన్ మరియు ముస్లిం సోదరులను కలిసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి, నూనె సురేష్, సయ్యద్ మొహిఉద్దిన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు హరీష్ రావు, కొప్పుల ఈశ్వర్‌లకు గొల్లపల్లి మండల కేంద్రంలో తెరాస శ్రేణుల ఘన స్వాగతం

**గొల్లపల్లి మే 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలో మాతా శిశు సంరక్షణ



కేంద్రాన్ని ప్రారంభించి పెద్దపల్లి జిల్లా కి వెళ్ళే మార్గం లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి వచ్చిన మంత్రి హరీష్ రావు కి గొల్లపల్లి మండల కేంద్రం లో తెరాస శ్రేణులు ఘన స్వాగతం పలికారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు మంత్రి కాన్వాయ్ రాగానే పెద్ద ఎత్తున తెరాస శ్రేణులు పూల వర్షం కురిపించి పూల మాలలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో ముచ్చటించి కార్యకర్తల మంచి చెడులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి కి స్వాగతం పలికిన వారిలో ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్, జెడ్పీటీసీ గోస్కుల జలంధర్, పాక్స్ చైర్మన్లు సుమన్ రావు, మాధవ్ రావ్, టి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బోల్లం రమేష్, వైస్ చైర్మన్ గంగాధర్, పట్టణ అధ్యక్షుడు పడాల జలంధర్, స్థానిక ఉపసర్పంచ్ మారం శేఖర్, నాయకులు రాం చరణ్ రెడ్డి, వీరస్వామి, బోనగిరి వెంకటేష్, బలభక్తుల కిషన్, చెవుల రవీందర్, మరాంపెల్లి బాబు కచ్చు కొమురయ్య, నర్సాపురం రవీందర్, వినోద్, కిరణ్, గంగాధర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెల కొనుగోలుకు లబ్దిదారునికి నేరుగా నగదు ఇవ్వాలి

**కరీంనగర్ మే 04 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మ సామాజిక వర్గాలకు అందిస్తున్న గొర్రెల కొనుగోలుకు సంబంధించి రెండవ విడత గొర్రెల కొనుగోలుకు లబ్దిదారునికి నేరుగా నగదు ఇవ్వాలని అలాగే సహకార ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము అశోక్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గొర్రెల పెంపకం దారులకు జీవో నెంబర్ 559 ప్రకారం ప్రతి గ్రామంలో ప్రాథమిక





గొర్రెల పెంపకం దారుల సహకార సంఘానికి అయిదు నుండి పది ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రతి గొర్రెల కాపారులకు ప్రమాద బీమా 6 లక్షల ఇవ్వాలని, గొర్రెలకు షెడ్ల నిర్మాణానికి లోన్స్ సబ్సిడీతో ఇచ్చి గొర్రెల పెంపకం వృత్తిని కాపాడడానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరికి 5 వేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం నిర్మాణం కోసం జిల్లాల నాయకత్వం కృషి చేయాలని ఎప్పటికప్పుడు గొర్రెల, మేకల వృత్తిదారుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కోశాధికారి కాల్వ శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు మంచాల రవీందర్ యాదవ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ మల్లేష్ యాదవ్, ప్రొఫెసర్ పాలగాని వీరేందర్ యాదవ్, చిగుళ్ల శ్రీనివాస్ యాదవ్, గండవేని రాజుయాదవ్, గజ్జి రమేష్ యాదవ్, గుండవేణి తిరుపతి యాదవ్, ఎంసాని అంజియాదవ్, రాకేష్ యాదవ్ పాల్గొన్నారు.

## పద్మారావునగర్‌లో భారీ వర్షం

### బన్సీలాల్ పేటలో 6.7 సెం.మీ వర్షపాతం

**సికింద్రాబాద్ మే 04 (ప్రజామంటలు):** బుధవారం తెల్లవారుజామున కురిసిన అకాల భారీ వర్షానికి సిటీలోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బన్సీలాల్‌పేట డివిజన్ లో 6.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పద్మారావునగర్, అభినవ్ నగర్, బోయిగూడ ప్రాంతాల్లో భారీ వర్షానికి పలు



చెట్లు కుప్పకూలాయి. పద్మారావునగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ప్రధాన రహదారిపై భారీగా వర్షం నీరు నిలవడంతో వాహనాల రాకపోకలకు జనాలు ఇబ్బంది పడ్డారు. గాంధీ ఆసుపత్రి ఎమర్జెన్సీ బ్లాక్ ఎదురుగా ఉన్న చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. ఎప్పుడు రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ఆ సమయానికి అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గాలి వానకు గాంధీ పరిసరాలు చెత్త, చెదారంతో చిందరవందరగా తయారయ్యాయి.

## హుస్నాబాద్ ఎల్ఐసి ఉద్యోగుల మెరుపు సమ్మె

**హుస్నాబాద్ మే 04 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో బుధవారం ఎల్ఐసి ఆఫీసులో ఉద్యోగులు రెండు గంటల మెరుపు సమ్మె చేయడం జరిగింది. ఎల్ఐసి లో ఐపీఓ తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అతిపెద్ద కార్మిక




సంఘం" ఏఐఐఈఏ" తీవ్రంగా వ్యతిరేకిస్తూ దానికి నిరసనగా సమ్మె చేసినట్టుగా వారు తెలియజేశారు. ఇట్టి సమ్మెలో పాల్గొన్న యూనియన్ అధ్యక్షులు ఎస్. అశోక్ కుమార్, కార్యదర్శి సదాశివ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎం. రవీందర్, గట్టయ్య, సంజీవరెడ్డి, రాజేష్, జి. రమేష్, రవికుమార్, లక్ష్మణా చారి మరియు ఎల్ఐసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయిస్తానని రైతులకు భరోసా కల్పించిన సర్పంచ్ రావుల రమేష్

తిమ్మాపూర్ మే 04 (ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి ఆకాశంలో కమ్ముకున్న మబ్బులు ఒక్క సారిగా బలమయిన గాలులతో అకాల వర్షంతో రైతులు ఆరబెట్టిన వడ్లు నీటి పాలయ్యి రైతులకు కడగండ్లు మిగిలాయి. రైతులు వరి పంటను కోసి ధాన్యాన్ని మాయిచ్చర్ వచ్చే వరకు కొనుగోలు కేంద్రాల్లో, కల్లాలలో ఆరబెట్టిన వరి ధాన్యం ఒక్క సారిగా భారీగా కురిసిన వర్షానికి



నీటతడిసి ముద్దయ్యాయి. వడ్లను వర్షం బారినుండి కాపాడాలని రైతులు అర్ధరాత్రి ఐకేపీ సెంటర్లకు చేరుకొని కవర్లు, తార్పలిన్లు కప్పిన పెనుగాలులకు కవర్లు ఎగిరి దూరంగా పడ్డాయి. వర్షం విపరీతంగా కురవడంతో వడ్లు నీటిలో కొట్టుకు పోయి రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించడంతో గ్రామ సర్పంచ్ రావుల రమేష్, ఉపసర్పంచ్ బేతి శ్రీనివాస్ రెడ్డి మరియు తోటి నాయకులతో కలిసి ఐకేపీ సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం సర్పంచ్ రమేష్ రైతులతో మాట్లాడుతూ.... భారీగా వీచిన ఈదురు గాలులు, వర్షాల మూలంగా రైతులు పండించిన తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోళ్లు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకునేటట్టు సంబంధిత అధికారులతో మరియు స్థానిక ఎమ్మెల్యే రసమయి గారితో మాట్లాడి సాధ్యమైనంత వరకు తమ వంతు సహాయం చేస్తానని రైతులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## కొండగట్టు అంజన్న దర్శించుకున్న మంత్రులు

**మల్యాల మే 04 (ప్రజామంటలు):** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని తెలంగాణ మంత్రులు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో పాటు ఎమ్మెల్యేలు అంజన్న ఆలయానికి చేరుకోగా ఆలయ



పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. అనంతరం ఆలయ అధికారులు ఆంజనేయ స్వామి చిత్రపటంతో పాటు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, విద్యాసాగర్రావు, సంజయ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం

### పాత్రికేయులతో ఇంటర్ విద్యాశాఖ అధికారి బైరి శ్రీనివాస్ వెల్లడి

**జనగామ మే 04 (ప్రజామంటలు):** మే 6వ తేదీ నుండి 21 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు ఏర్పాటు పూర్తి చేశామని పాత్రికేయులతో మాట్లాడుతూ ఇంటర్ విద్యాశాఖ అధికారి బైరి శ్రీనివాస్ వెల్లడించారు. ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరక ఇంటర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగానే విద్యార్థులు



చేరుకోవాలని, జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలు. పట్టణంలో పది పరీక్ష కేంద్రాలు మరో ఎనిమిది పరీక్షా కేంద్రాలు స్టేషన్ ఘనపూర్ లో 3, పాలకుర్తి 1, కొడకండ్ల 1, దేవరుప్పుల 1, జాఫర్ గడ్డ 1, నర్మెట 1 ఎర్పాటు చేశామని తెలిపారు.ఇంటర్ ప్రథమ ద్వితీయ పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులు 10,050 మంది, ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 1868 బాలురు, 2071 బాలికలు మొత్తం 3839 మంది,ఇంటర్ మొదటి సంవత్సరం ఒకేషనల్ బాలురు 777 బాలికలు 646 మొత్తం 1423 మంది,ఇంటర్ రెండవ సంవత్సరం జనరల్ బాలురు 1631, బాలికలు 2049 మొత్తం 3680 మంది,ఇంటర్ రెండవ సంవత్సరం ఒకేషనల్ బాలురు 577 బాలికలు 531 మొత్తం 1108 మంది హజరౌతారని తెలిపారు. విద్యార్థులలో పరీక్షల పట్ల భయాందోళనలు తొలగించేందుకు సైకాలజిస్ట్ సలహాలు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 5999 333 ను సంప్రదించాలని అన్నారు. హాల్ టికెట్ల కొరకు కళాశాలకు వెళ్ళవలసిన పని లేదని, ఇంటర్నెట్ కేంద్రాలలో నేరుగా %ంఎఆ.ఎన్ర్షన్ర్శ.న్ర్శఙ్జ.ఙఅ% సైట్ నుండి డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించిందని అన్నారు. కోవిడ్ నిబంధనలతో విద్యార్థులు హాజరు కావాలి. శానిటైజర్, మాస్కులు తెచ్చుకోవాలి. గ్రామ పంచాయతీలలో మున్సిపాలిటీలలో శానిటేషన్, త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేశామన్నారు.

పరీక్షల నిర్వహణకు కేంద్రానికి పది మంది చొప్పున 180 మంది తో అదనంగా కలిపి మొత్తంగా 210 మంది ని నియమించామని తెలిపారు. 18 కేంద్రాలకు 18 చీఫ్ సూపర్డెంట్ లు, ఏడుగురు సహాయ సూపర్డెంట్ లు, ముగ్గురు కస్టోడియన్ లు, ముగ్గురు అధికారుల (జూనియర్ కళాశాల లెక్చరర్, నాయబ్ తహసీల్దార్, ఏ.ఎస్.ఐ.) లతో ఫ్లైయింగ్ స్క్వాడ్, 2 సిట్టింగ్ స్క్వాడ్ లు...(స్క్వాడ్ కు ఇద్దరు చొప్పున) ఉంటారని అన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్న పత్రాల ఓపెన్, జవాబు పత్రాల ప్యాకింగ్ ఉంటుందని అన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

### క్రీడల అభివృద్ధి అధికారి నాగేందర్

**అక్కన్నపేట మే 04 (ప్రజామంటలు):** వేసవి కాల క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా యువజన క్రీడా సంఘాల అధికారి నాగేందర్ కోరారు. బుదవారం అక్కన్నపేట మండలం మల్లంపల్లి ఉన్నత పాఠశాలలో జిల్లా క్రీడా శాఖ సౌజన్యంతో నెల రోజుల పాటు నిర్వహించే వేసవికాలం క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభోత్సవం కార్యక్రమములో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వేసవి కాలంలో తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడల వైపు ఆకర్షితులైనప్పుడే చక్కగా స్థిరపడే అవకాశం ఉంటుందని అన్నారు. క్రమం తప్పకుండా శిక్షణ పొందిన వారికి క్రీడా సర్టిఫికెట్ లతో పాటు బహుమతులు అందచేయడం జరుగుతుందని అని ఆయన అన్నారు.ఈ ప్రాంతంలో వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్న టువంటి శిక్షకులు జంగపల్లి వెంకట నరసయ్య ను అభినందించారు.ఆత్మీయ అతిథులు హుస్నాబాద్ సి. ఐ లేతకుల రఘుపతి రెడ్డి మాట్లాడుతూ%ౌ%. క్రమశిక్షణతో కూడిన శిక్షణలు ఏవైనా సరే బాగుంటాయి అని ఆయన అన్నారు. నిత్యం వ్యాయామం చేసిన వ్యక్తి సంపూర్ణ ఆరోగ్య వంతుడుగా ఉంటారని, ఆయన పేర్కొన్నారు. సామాజిక సేవకులు యువజన అవార్డ్ గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అవకాశం ఉంటుందని అన్నారు. ఎస్.ఐ. కొత్తపల్లి రవి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం లో అందరూ భాగస్వాములు కావాలంటే, క్రీడల వైపు ఆకర్షితులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శిక్షణను



నిర్వహిస్తున్న శిక్షకుడు జంగపల్లి వెంకట నరసయ్య ను అభినందించారు. మా వైపు ఎటువంటి సహకారం నైన కొరవచ్చని అన్నాను.కాగా ఈ కార్యక్రమంలో శిక్షకులు వేంకట నరసయ్య, ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్, పోటీల స్పాన్సర్ బినవెని కనకయ్య, సీనియర్ క్రీడాకారులు నాగరాజు, విక్రమ్, సీనియర్ క్రీడాకారులు సుమారు 60 విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 రాత పరీక్షలలో ఉర్దూభాషను వెంటనే తొలగించాలి

**హుస్నాబాద్ మే 04 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బొప్పిశెట్టి భీమేశ్వర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి,



హుస్నాబాద్ పట్టణం ఇంచార్జ్ కర్ణకంటి నరేష్ హాజరై మాట్లాడుతూ గ్రూప్-1 రాత పరీక్ష లో ఉర్దూ భాష ను ప్రవేశపెట్టడం ఎంఐఎం టీఆర్ఎస్ పార్టీల కుట్రలో భాగమేనని కర్ణకంటి నరేష్ అన్నారు.ఉర్దూ భాష రాత పరీక్షలు ప్రవేశ పెట్టడం వల్ల మదర్సాలో చదువుకున్న విద్యార్థులకు మాత్రమే ఉర్దూ భాష రాయడం వస్తుంది. కాబట్టి ఇతర విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని వారు అన్నారు. ఉర్దూ భాష రాత పరీక్ష పత్రాలను మదర్సాలో విద్యను బోధించే అధ్యాపకుల చేత మూల్యాంకనం చేయడం వల్ల అనేక అవకతవకలు జరిగే అవకాశం ఉన్నందున ఇన్ని రోజులు కష్టపడి చదువుకున్నటువంటి పేద మధ్య తరగతి విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని నరేష్ అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ ప్రజలు ఓట్లను దండుకోవడానికి ఉర్దూ భాష ను గ్రూప్ 1 పరీక్షలో ప్రవేశపెట్టి ఒక వర్గానికి మేలు చేసేందుకు మాత్రమే టీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని ఇతర విద్యార్థులను అణగదొక్కాలని కుట్రలో భాగమే ఉర్దూ భాషను ప్రవేశపెట్టారని ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే గ్రూప్ 1 రాత పరీక్షలో ఉర్దూ భాషను వెంటనే తొలగించాలని లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి తోట సమ్మయ్య, బీజేవైఎం హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎగ్గుజూ రాజు. బీజేవైఎం పట్టణ ఉపాధ్యక్షుడు రామ్ ప్రతాప్. కార్యదర్శులు నవీన్.అబ్బిడి లింగారెడ్డి, అధికార ప్రతినిధి ఆషాడం శ్రీనివాస్ బీజేవైఎం అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గోపగోని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్యపడవద్దు : కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ మే 04 (ప్రజామంటలు):** అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోయిందని రైతులు అధైర్యపడవద్దని, తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య రైతులకు తెలిపారు. గత (మంగళవారం) రాత్రి కురిసిన అకాల వర్షాలకు ధాన్యం తడిసి పోయిన కారణంగా రైతులు అధైర్యపడ వద్దని, తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు. బుధవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఇంకా రెండు మూడు రోజులు అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యాన్ని భద్రపరచడం లో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో 199 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేయడం జరిగిందని మరో మూడు వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి తరలించవలసి ఉందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు కళ్ళాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పాలన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆరబెట్టిన ధాన్యంపై టార్పాలిన్‌లను కప్పించాల న్నారు. తహసిల్దార్‌లు వ్యవసాయ అధికారులు మండలాల్లో పర్యటించాలని మండల విస్తరణ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం ఆర పెట్టుకునేందుకు రైతులకు సహకరించాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భాస్కర రావు జిల్లా అధికారులు తహసిల్దార్లు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్

**స్టేషన్ ఘణపూర్ మే 04 (ప్రజామంటలు):** మండల కేంద్రాల్లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ %ఁ% టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మునిగెల వెంకటేశ్వర్లు, సెక్రటరీ గోనెల అనిల్, ఉపసర్పంచ్ నీల అయిలయ్య, యంపిటిసిలు మునిగెల రాజు, గన్ను నర్సింహులు, గ్రామ శాఖ అధ్యక్షులు మునిగెల రాజు, మాజీ యంపిటిసి గోనెల ఉపేందర్, పెసరు సారయ్య, యుత్ అధ్యక్షులు మునిగెల మహేష్, సొసైటీ డైరెక్టర్లు రమేష్, నాగరాజు, రాజయ్య, నాయకులు గోనెల వెంకన్న, పొన్నం రాజయ్య, మునిగెల రవి, ఉత్సవ కమిటీ సభ్యులు, కుల పెద్దలు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### - సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

**హుస్నాబాద్ మే 04 (ప్రజామంటలు):** తేదీ: 06-05-2022 నుండి ప్రారంభం అగు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న (38) కేంద్రాల వద్ద సిఆర్పిసి 144 సెక్షన్, తేది 06-05-2022 నుండి 24-05-2022 వరకు ఉదయం 6:00 నుండి సాయంత్రం 6:00 గం. వరకు విదించనైనది. పరీక్షా కేంద్రానికి సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని, పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ చేయలని, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... పరీక్షా సమయానికే అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.



గంగాధర మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రైతులు పోసిన ధాన్యము ఎండలో ఎండి, వానలో తడిసిన ధాన్యాన్నితక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి పరిశీలించిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం

### కాకతీయ వర్సిటీలో

# విద్యార్థులు పాట్లు

### డిగ్రీ సర్టిఫికెట్ల కోసం బ్రాంచి వద్ద పడిగాపులు

**వరంగల్,మే4:** కేయూ ఎగ్జామ్ బ్రాంచ్ దగ్గర సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు రోజూ పడిగాపులు కాస్తున్నారు. చదువు పూర్తయినా సర్టిఫికెట్లు రాలేదంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వ ఉద్యోగాలకు అప్లై చేసుకోలేకపోతున్నామని తెలిపారు. దీంతో కాకతీయ యూనివర్సిటీ పరిధిలో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీ, పీజీ పూర్తయి నెలలు గడుస్తున్నా వర్సిటీ అధికారులు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని ఆందోళన చెందు తున్నారు. ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన వేలాది మంది విద్యార్థులు కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ చదవుతున్నారు. అయితే ఇప్పటికే చదువు పూర్తైనవాళ్లు సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసి, కొన్ని నెలలుగా కేయూ ఎగ్జామ్ బ్రాంచి చుట్టూ తిరుగుతున్నారు. ఆన్ లైన్ లో తత్కాల్ సర్టిఫికెట్ కోసం 1.000




అదనంగా చెల్లించినా నిర్ణీత గడువులోపు సర్టిఫికెట్లు అందడం లేదంటున్నారు కొందరు విద్యా ర్థులు. దూర ప్రాంతం నుంచి రావాలంటే చార్జీలకు ఇబ్బంది అవుతోం దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేయూ ఎగ్జామ్స్ బ్రాంచీలో ఎక్కువగా తాత్కాలికంగా పనిచేసే సిబ్బంది ఉన్నారు. వీళ్లకు ఆన్ లైన్ పనుల పై సరైన అవగాహన లేకపోవడంతో దరఖాస్తులు పరిష్కారం కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పరీక్షల విభాగం లోని చాలామంది రిటైర్డు అయ్యారు. వాళ్ల స్థానంలో కొత్తవారిని నియమించక పోవటంతో సర్టిపికెట్ల జారీ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. ఎగ్జామ్స్ రిజల్ట్ రాగానే మెమోలు కాలేజీలకు పంపిస్తామని కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీలత అన్నారు. బ్యాక్ ల్యాగ్ ఉన్న మెమోలే తమ దగ్గర ఉన్నాయంటున్నారు. సర్టిపికెట్ల కోసం ఆన్‌లైన్‌లో పీజు చెల్లిస్తే.... వెరిపికేషన్ చేయడానికి ఒకటి, రెండు రోజుల టైం పడుతుందని చెబుతున్నారు. సకాలంలో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల ఉద్యోగా లకు అప్లై చేసుకునే అవకాశం కల్పోతున్నామంటున్నారు విద్యార్థులు.

## జనగామ సమీపంలో రోడ్డు ప్రమాదం

### మంత్రి సమక్షంలో గంజాయితో యువకుడి పట్టివేత

**జనగామ,మే4:** జనగామ సమీపంలోని అవుటర్ రింగ్ రోడ్డు నెల్లుట్ల ఫ్లైఓవర్ మీద బుధవారం ఉదయం ప్రమాదం జరిగింది. ఎదురె దురుగా వస్తున్న రెండు టూ వీలర్స్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆ వాహనాలపై ప్రయాణం చేస్తున్న యువకులకు స్వల్ప గాయాల య్యాయి. కాగా జనగామ జిల్లా పర్యటనలో భాగంగా అదే దారిలో వెళుతూ ఈ ఘటనను చూసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన కాన్వాయ్ ని ఆపారు. వెంటనే డీసీపీ, పోలీస్ లకు ఫోన్ చేసి సహాయక చర్యలు చేపట్టారు. ఈ లోగా చుట్టుముట్టు ప్రజలు చేరారు. వారి సహాయంతో గాయపడిన వారిని పక్కన కూర్చోపెట్టారు. ఈ లోగా ఘటన స్థలానికి పోలీసులు చేరారు. పోలీస్‌లను చూసిన వెంటనే ఇద్దరు యువకులు అక్కడి నుండి పరార్ అయ్యారు.



## మహేశ్ చేతుల మీదుగా జయమ్మ పంచాయితీ ట్రైటర్

సూపర్ స్టార్ మహేశ్ బాబు చేతుల మీదుగా 'జయమ్మ పంచాయితీ' రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రముఖ యాంకర్ సుమ కనకాల ప్రధాన పాత్రలో విజయ్ కుమార్ కలివరపు దర్శకత్వం వహించగా, విజయ లక్ష్మీ సమర్పణలో వెన్నెల క్రియేషన్స్ పతాకంపై బలగ ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే, ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. అలాగే, 'గొలుసు కట్టు' పాట కూడా బాగానే ఆకట్టుకుంది. 'జయమ్మ పంచాయితీ' సినిమాను మే 6న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మూవీ రిలీజ్ ట్రైలర్‌ను హీరో మహేశ్ బాబు రిలీజ్ చేయగా, అన్నీ వర్గాల ప్రేక్షకులను ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఇప్పటికే సినిమాపై అంచనాలు బాగానే పెరిగాయి. మరి సుమకు ఈ మూవీ ఎలాంటి సక్సెస్ ఇస్తుందో తెలియాలంటే విడుదలవరకు ఆగాల్సిందే.

## ప్రభుతదేవా కొరియో గ్రఫీలో చిరంజీవి డ్యాన్స్

అరవై ఆరేళ్ల వయసులోనూ తన డ్యాన్స్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేయడం మెగాస్టార్‌కే చెల్లింది. ఆయనతో ఓ అద్భుతమైన కొరియోగ్రాఫర్ కలిస్తే ఇక ఐఫీస్ట్ అదిరిపోతుంది. 'గాడ్‌ఫాదర్' సినిమాతో ప్రేక్షకులకి ఆ అవకాశం దక్కనుంది. ఎందుకంటే ఇందులోని ఓ పాట కోసం ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవాని రంగంలోకి దింపాడు దర్శకుడు మోహన్ రాజా. మలయాళ సూపర్ హిట్ 'లూసిఫర్' ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ ఓ కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. చిరు, సల్మాన్‌లపై ఓ పాట కూడా ఉండబోతోంది. ఈ పాటకే ప్రభుదేవా డ్యాన్స్ కంపోజ్ చేస్తున్నాడు. ఈ విషయాన్ని తమన్ సోషల్ మీడియాలో రివీల్ చేశాడు. చిరంజీవి, సల్మాన్‌ల కోసం ఒక ఆటమ్ బాంబింగ్ స్వింగింగ్ సాంగ్‌కి కొరియోగ్రఫీ చేస్తున్నారు ప్రభుదేవా. చిరు, సల్మాన్‌లు కలిసి డ్యాన్స్ చేయడమంటే ఫ్యాన్స్‌కి పండగే' అంటూ ట్వీట్ చేశాడు. ఈ పాట సినిమాకి స్పెషల్ అట్రాక్షన్ అవుతుందని



దర్శక నిర్మాతలు కూడా ఫీలవుతున్నారు. త్వరలోనే ఈ పాటని షూట్ చేయబోతున్నారు. చిరు, ప్రభుదేవాల కాంబినేషన్‌లో ఇప్పటికే పలు సూపర్ హిట్ సాంగ్స్ వచ్చాయి కాబట్టి ఈ పాటపై కూడా భారీ అంచనాలు ఏర్పడటం ఖాయం. నయనతార, పూరి జగన్నాథ్, సత్యదేవ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్.బి చౌదరి, ఎన్వీ ప్రసాద్ కలిసి నిర్మిస్తున్నారు.

## 6న రంగరంగవైభవంగా.. లిరికల్ సాంగ్

మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్, అందాల కేతిక శర్మ జంటగా నటించిన వైవిధ్యమైన ప్రేమకథా చిత్రం రంగరంగవైభవంగా. తమిళంలో 'ఆదిత్యవర్మ' లాంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన గిరీశయ్య ఈ సినిమాకి దర్శకుడు. శ్రీ వెంకటేశ్వరా సినీ చిత్ర బ్యానర్ పై బీవీయస్‌యన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమాకి దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు. ఇందులో మెడికల్ స్టూడెంట్స్ గా హీరో, హీరోయిన్స్ నటించడం విశేషం. వారి మధ్య చిగురించిన ప్రేమ ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుంది అనేదే కథాంశం. ఇటీవల టాకీపార్ట్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా అతి త్వరలోనే విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలోని 'కొత్తగా లేదేంటి?' అనే లిరికల్ సాంగ్ ను ఈ నెల 6న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ పాట ప్రమోను మేకర్స్ విడుదల చేశారు. ప్రస్తుతం ఈ ప్రోమోకి మంచి స్పందన దక్కుతోంది. శ్రీమణి రాసిన 'కొత్తగా లేదేంటి?' అంటూ సాగే ఈ పాటను అర్మన్ మాలిక్, హరిప్రియ ఆలపించారు. దేవీ అందించిన సూపర్ మెలోడియస్ ట్యూన్ లో, పాట సాహిత్యం మరింత అందంగా ఒదిగిపోయింది. వైష్ణవ్ తేజ్ 'ఉప్పెన' చిత్రానికి చార్ట్ బస్టర్ పాటల్ని అందించిన దేవీశ్రీ .. అతడి మూడో చిత్రం రంగరంగవైభవంగా కూడా అదే స్థాయిలో సంగీతం అందిస్తుండడం విశేషమని చెప్పాలి. మరి ఈ సినిమా వైష్ణవ్‌కు, కేతికాశర్మకు ఏ స్థాయిలో సక్సెస్‌ను అందిస్తుందో చూడాలి.




## కాఫీ విత్ కరణ్‌కు ఫుల్‌స్టాప్

బాలీవుడ్‌లో చిట్ చాట్ షో లకు 'కాఫీ విత్ కరణ్' బాగా పాపులర్. ఈ షో కు వచ్చిన సెలబ్రిటీస్ ఎంతటి పాపులారిటీ సంపాదించుకున్నారో.. అంతే విమర్శలపాలవుతారు. ఈ షో లో కరణ్ అడిగిన ప్రతి ప్రశ్న ఒక బాంబ్ లా ఉంటుంది. బోల్డ్ ప్రశ్నలు.. బోల్డ్ సమాధానాలు, విమర్శలు, ప్రశంసలు అన్నింటికి ఈ ఒక్క షో నే కేరాఫ్ అడ్రెస్. ఇప్పటికి ఆరు సీజన్లు పూర్తి చేసుకున్న ఈ షో ఏడవ సీజన్ లోకి అడుగుపెడుతుంది అనుకొనేలోపు కరణ్ జోహార్ బాంబ్ పేల్చాడు. ఇక నుంచి 'కాఫీ విత్ కరణ్'ఉండబోదని అధికారికంగా ప్రకటించాడు. దీంతో అభిమానులు షాక్ కి గురవుతున్నారు. 'హలో, 'కాఫీ విత్ కరణ్' నా జీవితంలోనే కాదు మీ జీవితంలోనూ ఒక భాగమయ్యింది. పాప్ కల్చర్ చరిత్రలో మేము ప్రభావం చూపామని, అందులో మా స్థానాన్ని కనుగున్నామని నేను అనుకుంటున్నాను. కాబట్టి, 'కాఫీ విత్ కరణ్' మళ్లీ తిరిగి రాదని నేను చాలా హృదయపూర్వకంగా ప్రకటిస్తున్నాను– కరణ్ జోహార్' అని ట్వీట్ చేశాడు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ గా మారింది. దీంతో బాలీవుడ్ అభిమానులు నిరాశకు గురయ్యారు. సీజన్ 7 కోసం ఎదురుచూస్తున్నామని, ఇలాంటి షాకింగ్ నిర్ణయం వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నామని కామెంట్స్ పెడుతున్నారు. మరి అభిమానుల కోరిక మేరకు కరణ్ ఈ నిర్ణయం పై పునరాలోచిస్తారేమో చూడాలి.



## రష్మిక ఐటమ్ ఐటెమ్ సాంగ్ 2 కోట్ల డిమాండ్?

ఒక్క హిట్ దక్కాలే కానీ.. భారీ రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడానికి హీరోయిన్స్ ఏ మాత్రం వెనుకాడరు. స్టార్ హీరోయిన్లు ఒకో సినిమాకి రెండు నుంచి మూడు కోట్లు వరకూ అందుకుంటున్నారు. ఐటెమ్ సాంగ్స్ కైతే ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారు. ఇటీవల సమంత 'పుష్ప'



సినిమాలోని ఐటెమ్ సాంగ్ కోసం కోటిన్నర పారితోషికం అందుకుంది. 'గని' చిత్రం కోసం తమన్నా కోటి వరకూ వసూలు చేసింది. ఇప్పుడు రష్మికాకు అలాంటి అవకాశమే వచ్చినట్టు టాక్. తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా బాలీవుడ్ లో 'యానిమల్' అనే సినిమాను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. రణబీర్ కపూర్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో ఒక ఐటెమ్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడు. ఆ పాటను ఓ క్రేజీ సౌత్ హీరోయిన్ తో చేయించాలన్నది అతడి ఆలోచన. అందుకే రష్మికా మందణ్ణను సంప్రదించాడట. దానికి రష్మికా ఏకంగా రూ. 2 కోట్లు డిమాండ్ చేసిందని టాక్. రష్మికా ఓ పూర్తి స్థాయి సినిమాకి రూ. 2కోట్లు పారితోషికం తీసుకుంటోంది.

పైగా దానికి 30రోజులు కాల్షీట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. అదే ఐటెమ్ సాంగ్ అయితే మ్యాగ్జిమమ్ 5 రోజులు, మినిమమ్ మూడురోజులు చాలు. ఆ మాత్రం దానికి రష్మికా రెండు కోట్లు డిమాండ్ చేయడంతో బాలీవుడ్ నిర్మాతలు షాకయ్యారు. దాంతో రష్మికాతో నిర్మాతలు బేరసారాలు సాగించి.. మొత్తానికి కోటిన్నర ఇవ్వడానికి సిద్ధమయ్యారని టాక్.

## కూతురుతో ఎంజాయ్ చేస్తున్న శ్రియ

స్టార్ హీరోయిన్ శ్రీయా శరన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. టాలీవుడ్ సీనియర్ హీరోలందరి సరసన నటించి మెప్పించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం కూతురు రాధ ద్వారా తల్లి ప్రేమను ఎంజాయ్ చేస్తోంది. కొన్నేళ్ల క్రితం విదేశీ వ్యాపారవేత్త ఆండ్రీ ని పెళ్లాడిన శ్రీయా సీక్రెట్ గా బిడ్డను కని అందరికి షాక్ ఇచ్చింది. ఇక కరోనా లాక్ డౌన్ లో ఆ విషయాన్నీ బయటపెట్టి, కూతురు పేరును రాధ అని పరిచయం చేసింది. ఆ తరువాత నుంచి అమ్మడు, కూతురితో కలిసి చేస్తున్న అల్లరిని మొత్తం సోషల్ మీడియా లో పంచుకుంటుంది. ఇక తాజాగా ఈ తల్లీకూతుళ్లు గోవా బీచ్ లో సందడి చేశారు. ఒక బిడ్డకు తల్లి అయినా కూడా శ్రీయ తన అందాన్ని కాపాడుకుంటున్న విధానాన్ని అభిమానులు మెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇటీవలే శ్రీయ 'ఆర్ఆర్ఆర్' చిత్రంలో కనిపించిన విషయం తెల్సిందే. ప్రస్తుతం పలు సినిమాల్లో ప్రత్యేక పాత్రల్లో నటిస్తూనే సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటోషూట్లతో బిజీగా మారిపోయింది.



## జై భీమ్,నాంది సినిమాలకు ఫాల్కే అవార్డులు

తమిళ స్టార్ హీరో సూర్య 'జై భీమ్', అల్లరి నరేశ్ 'నాంది' సినిమాలకు మరోసారి ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకున్నాయి. ప్రతి ఏడాది జరిగే దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిగింది. 12వ దాదా సాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్ ప్రస్తుతం 2022లో జరగగా ఈ సారి జై భీమ్, నాంది సినిమాలకు కూడా అవార్డులు వచ్చాయి. సూర్య నటించిన జై భీమ్ సినిమా ఇప్పటికే చాలా అవార్డులని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా దాదాసాహెబ్ ఫాల్కే ఫిలిం ఫెస్టివల్‌లో ఉత్తమ సినిమాగా జై భీమ్ నిలిచింది. అంతే కాక ఈ సినిమాలో నటించిన మణికందన్ కి బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ అవార్డు కూడా వరించింది. దీనిపై చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేశారు. ఇక అల్లరి నరేశ్ నటించిన నాంది సినిమాని డైరెక్టర్ విజయ్ కనకమేడల తెరకెక్కించారు. ఈ సినిమాకి కాను బెస్ట్ డెబ్యూ డైరెక్టర్ అవార్డును విజయ్ అందుకున్నారు. దీంతో నాంది చిత్ర యూనిట్, పలువురు టాలీవుడ్ ప్రముఖులు విజయ్‌కి అభినందనలు తెలుపుతున్నారు.



## వేయికోట్ల క్లబ్బులో చేరిన కెజిఎఫ్-2

### తెలుగులోనూ ప్రశాంత్ నీల్‌కు డిమాండ్

అందరూ ఊహించినట్టుగానే కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటించిన కేజీఎఫ్ ఛాప్టర్ – 21000 కోట్ల క్లబ్‌లో చేరింది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో బ్లాక్ బస్టర్ కేజీఎఫ్ ఛాప్టర్ 1 చిత్రానికి సీక్వెల్‌గా రూపొందిన ఈ మూవీలో హీరోయిన్‌గా శ్రీనిధి శెట్టి..బాలీవుడ్ స్టార్ రవీనా టాండన్, సంజయ్ దత్, ప్రకాశ్ రాజ్, రావు రమేశ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 14న పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడతో పాటు మిగతా సౌత్ భాషలలో అలాగే హిందీలో ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలైంది. అంతకముందు వచ్చిన ఆర్ఆర్ఆర్ సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో అదే అంచనాలు కేజీఎఫ్ 2 మీద ఏర్పడ్డాయి. ఆ అంచనాలను, అందరూ అనుకున్న రూ.1000 కోట్ల మాటను నిజం చేస్తూ ఈ





సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీని సృష్టించి బాహుబలి 2, ఆర్ఆర్ఆర్ చిత్రాల తరహాలోనే రూ.1000 కోట్ల మార్క్‌ను దాటిన ఇండియన్ సినిమాగానిలిచింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా ద్వారా అఫీషియల్‌గా కన్‌ఫర్మ్ చేశారు. ఇకపోతే కన్నడ దర్శకుడు ప్రశాంత్ నీల్.. ఇప్పటికి మూడు సినిమాల్ని డైరెక్ట్ చేశాడు. అవన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్. వాటిలో 'కేజీఎఫ్' సిరీస్ పాన్ ఇండియా స్థాయిలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ దుమ్మురేపేశాయి. దీంతో అతడి క్రేజ్ డబుల్ అయింది. ఈ సినిమాలు తెచ్చిపెట్టిన సక్సెస్ క్రెడిట్ తో తెలుగులో ఏకంగా మూడు సినిమాలకు కమిట్ అవుతున్నాడు. ప్రభాస్ హీరోగా ఒక సినిమా ప్రస్తుతం సెట్స్ పై ఉంది. చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమాకోసం ఏకంగా రూ.25కోట్లు పారితోషికం అందుకున్నాడు. అయితే కొత్త చిత్రాలకోసం అతడు తన పారితోషికాన్ని రెట్టింపు చేస్తున్నట్టు సమాచారం అందుతోంది. సలార్ చిత్రం తర్వాత ప్రశాంత్ నీల్.. యన్టీఆర్ హీరోగా ఒక సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాను డీవీవీ దానయ్య నిర్మిస్తున్నాడు. అలాగే.. రామ్‌చరణ్ హీరోగా ఓ సినిమా చేయబోతున్నాడు. ఈ రెండు తెలుగు సినిమాలకు గాను ప్రశాంత్ నీల్ ఏకంగా రూ. 50కోట్లు పారితోషికం అందుకోబోతున్నాడని టాక్. అలాగే.. 'కేజీఎఫ్ 2' చిత్రానికి పారితోషికంతో పాటు లాభాల్లో వాటాని కూడా అందుకోనున్నాడని సమాచారం. రాజమౌళి తర్వాత అతడి స్థాయిలో జాతీయ స్థాయిలో క్రేజ్ తెచ్చుకున్న నీల్ తన పారితోషికాన్ని డబుల్ చేయడం పెద్ద విశేషం.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com